సత్యనారాయణ, కాకరపర్తి

పిష్వా నారాయణరావుపత్థ

రాజమహేంద్రవరము , 1924

Record no. 202

Satyanārāyaṇa, Kākaraparti

Pīṣvā Nārāyaṇarāvuvatha

Rājamahēndravaramu, 1924

Record no. 202

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

సత్యనారాయణ, కాకరపర్తి.

పీష్వా నారాయణరావువథ / ఇది కాకరపర్తి సత్యనారాయణగారిచే రచియింపఁబడి; సరస్వతి గ్రంథమాలవారిచే ప్రచురింపఁబడినది.- 1. కూర్పు.- రాజమహేంద్రవరము : పంచకర్ల వెంకన్ననాయుడు, 1924.

104 p. (1) leaf of plate. :port. ;18 cm.

Record no. 202

Satyanārāyaṇa, Kākaraparti.

Pīṣvā Nārāyaṇarāvuvatha / idi Kākaraparti Satyanārāyaṇagāricē raciyimpam̐baḍi; Sarasvati granthamālavāricē pracurimpam̐baḍinadi.- 1. kūrpu.- Rājamahēndravaramu : Pañcakarla Veṅkannanāyuḍu, 1924.

104 p. (1) leaf of plate. :port. ;18 cm.

Record no. 202

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB Date filming began:

సరస్వతీ గ్రంథమాల :— తృతీయపుష్పము.

సంపాదకుఁడు
కాకర్లపర్తి సత్యనారాయణ



పీష్వా నారాయణరావు వధ

(14 ప్రకరణముల నవల)

ఇది

కాకరపర్తి సత్యనారాయణగారిచే
రచియింపఁబడి

మొదటికూర్పు 1000 ప్రతులు

సర్వస్వతీ గ్రంథమాలవారిచే
ప్రచురింపఁబడి

రాజమహేంద్రవరము
పంచకర్ల వెంకన్ననాయుడుగారిచే
వీరరాఘవ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

1924.

  [వెల రు. 0—12—0

రాజపోషకులు.

శ్రీశ్రీ జంపన సుబ్బరాజుగారు, ప్రోప్రైటర్, ఖండవల్లి.

శ్రీమత్ తిరుమల వెంకటశ్రీనివాసాచార్లు అయ్యవార్లంగారు, సీనియర్ ప్రోప్రైటర్, పెంటపాడు.

శ్రీమత్ కిలాంబి వెంకటవరదశ్రీనివాసాచార్లు అయ్యవార్లంగారు, సీనియర్ ప్రోప్రైటర్, లింగాల అగ్రాహారం, పెంటపాడు.

4. శ్రీమత్ యం. యస్, అవతారంగారు, ల్యాండులార్డు, పెంటపాడు.

5. శ్రీశ్రీనందికోళ్ళగోపాలరావుగారు, ప్రోప్రైటర్, శ్రీకృష్ణవిలాస్.

6. శ్రీశ్రీకామర్సు రామచంద్రరావుగారు, ల్యాండులార్డు, దువ్వ.

7. శ్రీశ్రీ సత్తి వెంకయ్యగారి కుమాళ్లు కామిరెడ్డిగారు, మర్చంటు, మారుటేరు.

8. శ్రీశ్రీభూపతిరాజు శీతారామచంద్రరాజుగారు, ప్రోప్రైటర్, సిద్ధాంతం.

9. శ్రీశ్రీ పెనుమత్స శీతారామరాజుగారు, ప్రొప్రైటరు, అజ్జరం.

10. శ్రీశ్రీ జమీందారువారు, వల్లూరు.

1. శ్రీశ్రీ కోటగిరి వెంకటరామలక్ష్మీనరసింహా పురుషోత్తమయ్యరావుగారు, జమీందారు, కలగర.

పోషకులు.


---

1. ప్రభల వెంకటేశ్వరరావుగారు, ల్యాండులార్డు, దువ్వ.
2. పినిసెట్టి వెంకటసుబ్బారావుగారు, మర్చంటు, పాలకొల్లు.
3. గుడిమెట్ల వీర్రెడ్డిగారు, మర్చంటు, మారుటేరు.
4. మోతే నారాయణరావుగారు
5. మోతే నరసింహారావుగారు
6. మోతే కృష్ణారావుగారు

   } Zamindars of Vissannapet & Gundepalli Estates, Ellore.

7. గుత్తా వెంకయ్యచౌదరిగారు, Hon: Magistrate ఏలూరు
8. పాలపర్తి శివరావుగారు, హెడ్డుక్లార్కు.
   L. F. office మచిలీబందరు.
9. డాక్టరు కోకా అహోబలరావుగారు, పరాసుపేట, మచి బందరు.
10. ఇనుగంటి వెంకటరాజగోపాలరావుగారు, నూజవీడు.
11. కండిమల్ల శీతారామ బహదర్ వారు, గన్నవరం జమీందారు, నూజవీడు.





తొలిపలుకు.

భాషాభిమానులారా!

ఈ గ్రంథమాల స్థాపింపబడి యారుమాసములయినది. ఇప్పటికియ్యది నాలుగు వందల మంది చందాదార్లతోడను, గొందరు రాజపోషకులతోను, విరాజిల్లుచున్నది.

దీనినుండి యింతకు మున్ను రెండు గ్రంథములు వెలువడినవి. ఇయ్యది మూడవ పుష్పము.

అనతికాలములోన మా గ్రంథమాలకుఁ బెక్కురు చందాదారులు చేరుటచే భావికాలౌన్నత్యమునుగూర్చి చదువరులకు వేఱ చెప్పనక్కఱలేదు. ఈ గ్రంథమాలయందు సంవత్సరమునకు నాలుగు ఉద్గ్రంథములు వెలువడుచుండును. అవి నైతిక, ఆర్థిక, చారిత్రిక, సాంఘిక, విషయములను దెలుపు నవలలు, నాటకములు, ప్రబంధములునై యుండు.

మరియు సంస్కృతాంగ్లహిందీభాషలనుండి గ్రంథములు పరివర్తింపించి నిర్దుష్టమైన గ్రాంథిక శైలిని సర్వజన మనోరంజకమగునట్లుగ ముద్రించి ప్రకటించుచుందుము. ఆంధ్రులెల్లరు మా యుద్యమమునకుఁ జేయూఁత నొసంగఁ [illegible]తులు. అముద్రితంబు లగుపూర్వ గ్రంథములున్నచోఁ [illegible]నసులుమాకంపిన కృతజ్ఞతతో నందుకొని యుచ్చో[illegible]గలము

చందా సంవత్సరమునకు మార్గవ్యయముతోఁగూడ రు. 2-8-0
రాజపోషకులకు చందా సంవత్సరమునకు 25-0-0
పోషకులకు 10-0-0

ఆంధ్రదేశమునం దెల్లెడ చందాదారులను కుదుర్చుటకు ఏజెంట్లు కావలయును. వివరములకు మాకు వ్రాసిన జవాబీయగలము.

మా రాజపోషకులు, పోషకులు, చందాదారులు మా జాబులకు సమాధానములు వ్రాయుచు, వారు పంపవలసిన ద్రవ్యమును సరియైన కాలములో బంపగలందులకు బ్రార్థితులు. ముందుముందు వి. పి. ల విషయమై క్రొత్తరూల్సు వచ్చుచున్నవి. కాబట్టి దయయుంచి వి. పి. ల స్వీకరింపబ్రార్థితులు.

మాకు సాహాయ్యపడుచు మాగ్రంథమాలకు రాజపోషకులుగను, పోషకులుగను, చందాదార్లుగను చేరి మమ్ము హెచ్చరించుచు, భాషాభివృద్ధికి తోడ్పడుచున్న మహనీయులు కడు వందనీయులు.

ఇట్లు,
సంపాదకుఁడు,
కాకరపర్తి సత్యనారాయణ.

10-7-24
కాకరపర్తి,

ఉపోద్ఘాతము.

దేశమునం దెచ్చటఁ జూచినను నాటకములు, నవలల మయమైయున్నది. అయిన నెన్నిగ్రంథములనైన మనదేశము భరింపఁగలదు. దేశమునకు ముఖ్యముగఁ గావలసిన విషయములు- సంఘసంస్కరణానుకూల మగుగ్రంథములును, దేశచరిత్రాత్మకమైనవియును.

పీష్వానారాయణరావు చరిత్ర దేశచరిత్రలలో ముఖ్యమైనది. ఈతఁడు బాల్యముననే పినతల్లి కుట్రచే మరణమునొందింపఁబడెను. ఈకథను నేను చరిత్రలనుండి గ్రహించి సాధ్యమైనంతవఱకు చరిత్రకు లోనైయుంటిని. కాని యచ్చటచ్చట చరిత్ర నతిక్రమింపక దప్పినదికాదు. నారాయణరావు భార్యయగుగంగాబాయి (Parentage) తలిదండ్రుల చరిత్ర యేమియు తెలియవచ్చినదిగాదు. కాబట్టి యా చరిత్రను గల్పింపవలసివచ్చినది.

సంత్కృతము, తెలుగు గ్రంథరచనసూత్రములకు వ్యతిరేకముగ నే నీ గ్రంథమును విషాదాంతము గావించితిని. సంతోషాంతము లగుగ్రంథములకంటె విషాదాంత గ్రంథములే నీతినిబోధించునని నాయభిప్రాయము. ఆకారణమునుబట్టి నే

యింగ్లీషు మహాకవులు విషాదాంతపు గ్రంథములనుగూడ రచించియున్నారు.

A tragedy is far more effective and more true to life than a comedy and the objection against tragic writings is purely sentimental.

కాకరపఱ్ఱు,
10-7-24

కాకరపర్తి సత్యనారాయణ,
గ్రంథకర్త.

పీష్వానారాయణరావు వధ.

మొదటి ప్రకరణము.

“వెదుకఁ బోవు తీవె కాలదాకినట్లు నేనెంత ధన్యుఁడను.”

హిందూదేశమునఁ బడమటిభాగమునం దెత్తైన బడమటి కనుమలుగలవు. పూనాప్రాంతమునందచ్చటచ్చటఁ గనుమమార్గములున్నను నవి ప్రయాణమున కంత యోగ్యమైనవికావు. ఆకొండమార్గములందు వ్యాఘ్రములు మొదలగు ఘాతుకజంతుజాలంబులు నివసించియుండి యప్పుడపుడు సమీప గ్రామములపైఁబడి జనులకు హానిఁ జేయుచుండును. వృక్షంబులు మొదలగు సంతోషదాయకంబులగు నవేవియు నచ్చటఁ గానరావు. భయంకరాకారము గలిగిన గండశిలామయపర్వతములు మాత్రమందు గానవచ్చుచున్నవి. పర్వతశిఖరప్రాంతములందు భూరుహసముదాయంబు గానవచ్చుచుండెను. బ్రహ్మరాక్ష

సులు మనుజులను మ్రింగివేయుటకు నోళ్ళను తెఱచియున్నవో యనఁ దోఁచు విశాలబిలములందుఁగలవు. కొండచిలువ త్రాచు మొదలగు ఘోరసర్పజాతు లందునివసించి యుండును. అట్టి స్థలము జనులకెట్టి భీతి గలిగించునో వేఱచెప్పనేల? ప్రాణములందుఁ దీపియున్న వారట్టి మార్గమున బోవుట కెన్నఁడును బ్రయత్నింపరు.

క్రీ. శ. 1771 సంవత్సరము వర్షఋతువునం దొకనాటి రాత్రి యిరువురు ఘోరాకారులొక కనుమమార్గంబునఁ దిరుగాడుచుండిరి. వారు దృఢతరగాత్రులై భయంకరాకారముగలిగి యుండిరి. వారా రాత్రియందట్టి భయంకరమార్గమున ఖడ్గములు హస్తములందాల్చియుండుటఁ జూడ వారు రాజద్రోహులో, చోరనాయకులో యని తోఁచకపోదు. వారిలో వారిట్లు మాట్లాడుకొనఁ జొచ్చిరి.

ఒకటవవాఁడు—మూఢాజీ! మనమింటియొద్దనుండి వాఁడు పోయిన తరువాత బయలుదేరితిమి. ఇప్పుడర్ధరాత్రింబు మీఁగినట్లు గానవచ్చుచున్నది. అతఁడు మనలను దప్పించికొని పోయియుండఁడుగదా!

మూఢాజీ—తుల్యాజీ! రాత్రి రెండవజామునగాని యాతఁడు బయలువెడలఁడు. కాన మనమిఁక జాగరూకతతోఁ గాచియుండిన వానిని బట్టవచ్చును.

తుల్యాజీ—ఓరీ! దుర్మార్గా! పట్టవచ్చుననుచుంటివా? వధింపవచ్చుననుము.

మూఢాజీ—పాపమాతఁడు నీకేమి హానిజేసెను. వానిపై నీకంత యసూయయేల? వానినెచ్చటికైనను బంపివేసి వానినిజంపి నట్లానవాళ్ళను జూపి బహుమతులఁ బడయుదుము.

తుల్యాజీ—మూఢాజీ! నీకేమియుఁ దెలియదు. ఆతని బ్రతుకనిచ్చిన నాతఁడు మనలఁ బ్రదుకనిచ్చునా? ఇంతేకాక యాదుర్మార్గుఁడు నాకుఁ జేసిన యపకారమునకుఁ బ్రత్యపకారము చేయకున్న నేను బ్రతుకగలనా!

మూఢాజీ—ఆతఁడు నీకేమి యపకారమొనర్చెను!

తుల్యాజీ—ఎఱుఁగవా! నాయందు దోషారోపణము జేసి నన్నుఁ గొరడాచేఁ గొట్టించెను. చూడుము. నావీఁపుపై వాతలెట్లు గానవచ్చుచున్నవో! ఆతని నెత్తురుఁ గాంచినఁగాని నా మనస్తాపము శాంతింపదు.

వారిట్లు మాట్లాడుకొనుచుండ నాకసమంతయు నై కారుచీఁకటులచేఁ గప్పఁబడెను. మేఘములు క్రమవృద్ధియగుచున్నకొలంది గాలియు మిక్కుట మ కొండపై వ్రాలిన యెండుటాకులు పెళపెళయ చు దుర్మార్గుల తలలను దన్నుచున్న వో య తుల్యాజీల తలలపైఁ బడుచుండెను. చిన్న చిన్న

గొట్టఁబడి వారినేత్రములఁబడి వారిని గ్రుడ్డివారినిగ నొనర్చుచుండెను. ఝుమ్మను మహీరుహశబ్దములు కొంతసేపటికి పెళపెళధ్వనులుగఁ బరిణమించెను. పవనవేగమునకు నిలువంజాలక తరువులన్నియు భయంకరధ్వనులతోఁ బడిపోవుచుండెను. ఇట్లుండ నాదుర్మార్గులిద్దరు తమప్రాణంబులు హస్తంబుల నిడుకొని ‘‘మనమీరేయి ప్రాణములతో నావలకుఁ బోఁగలమా.’’ యని తలపోయుచుండ మహారాష్ట్రులయిక్కట్టులఁ గూర్చి హిందూమాతవిచారించుచు దుఃఖబాష్పముల విడుచుచున్నదోయన వర్షబిందువులు ప్రారంభమై కొంతసేపటికతిదారుణమై యాకొండమార్గములను జలమయము గావించుచుండెను.

మరికొంతసేపటికి వర్షమంతయు తగ్గి యాకసమంతయు నిర్మలముగఁ గానవచ్చెను. ప్రదేశమంతయు నల్లకల్లముగ నుండెను.

ఆహా! ప్రకృతి చేయఁజాలని పని యెందైనఁ గలదా? ప్రకృతియే సర్వభూతసృష్టిస్థితిలయములకుఁ గారణమగుచున్న శక్తియును మనుజుఁడు గ్రహింపఁజాలక తాను చేయఁజాలము ప్రపంచమున నెందైనఁ గలదాయని విఱ్ఱవీగుచుండెజి మూఢాజీలట్లు విఱ్ఱవీగువారిలో నగ్రగణ్యులని చెంతురుగాక.

ఇన్నిట్టి యిక్కట్ల వారు వర్షవాతంబులఁ బడియు ద్రోహములకుఁ దిరిగిపోవక కార్యనిర్వహణ మందె

క్కడు శ్రద్ధ వహించి కాచి యుండిరి. ఇట్లుండ కొంతదూరమున పాదధ్వనియేదియో వినవచ్చెను. వారాసవ్వడి విని ‘‘అదుగో వచ్చుచున్నాఁడు. జాగ్రత్తగానుండుమ’’ని తుల్యాజీ చెప్పెను.

ఆధ్వని దూరముననున్న పురుషుఁడు గ్రహించి, ఎవరయ్యా యచ్చట? నేను సతారాకుఁ బోవలయును. మార్గముఁ దప్పితిని. కావున మార్గముఁ జూపి పుణ్యముఁ గట్టుకొండు.’’

అందులకు తుల్యాజీ, నీవెవడవు? ఈనిశియందు బ్రయాణముఁ జేయుటకుఁ గారణమేమ’’ని యడుగుచు నాతనిపైఁ బడెను. ఆపురుషుఁడు బలవంతుఁడైయైనను గార్యార్థమై యూరకుచుండుటచేఁ దనబలపరాక్రమాదులఁ జూపనిష్టములేనివాఁడై యాతనినుండి తప్పించుకొనుచు ‘‘ఏమయ్యా! బాటసారులఁ గొట్టనెంచుచున్నావు. మీరెవరు? మీకింత దురాచరణంబు తగునే?’’ అనెను.

మూఢాజీ తుల్యాజీనివారించి ‘‘మనకుఁ గావలసిన మనుజుఁడు లభింపని పట్ల నీతని బాధించినమనకేమిలాభము. నీతనిని విడిచివేయుదమ’’ని చెప్పి యాపురుషుని ‘‘నీవెవ్వఁడవ’’ ని యడిగెను.

అందులకాపురుషుఁడు తననిజ వృత్తాంతమును వెల్లడిఁ జేయక, ‘‘నేనొకవర్తకుఁడను. వర్తకపు పనిమీఁద సతారాకుఁ బోవుచున్నాను’’ అనిచెప్పెను. అతఁడిట్లు చెప్పుచుండ నాత

నిహస్తమున నున్న దంతపు పెట్టెయొకటి వారికండ్లబడెను వారుదానిని నతనియొద్దనుండి బలవంతముగ లాగుకొని యాతని నావలకు గెంటివేసిరి. ఆతఁడు తనప్రయత్నములన్నియు నిష్ఫలములైనందులకుఁ గుందుచు ఘూనాపైపునకుఁ బోవుచుండఁ గొలది దూరమున గుఱ్ఱపుడెక్కలచప్పుడు వినవచ్చుచుండెను. అదివిని యాతఁడు క్రొత్తదండు వచ్చుచున్నదని భయపడి మూరుమార్గమునఁ బోవుచుండెను.

అప్పుడిరువురు బాలురా దుర్మార్గులు కాచియున్న మార్గమును బట్టి యశ్వములపైఁ బోవుచుండిరి. అందులో నొకఁడు దబ్బపండువంటి శరీరము గలిగి యతిబలిష్ఠములగు నవయవములతోఁ బ్రకాశించుచు ప్రత్యక్ష మన్మథుఁడో యనునట్లుగాఁ గనవచ్చుచుండెను. అతఁడుపచ్చనియుడుపులను ధరించి యెఱ్ఱని జరీపాగాను జుట్టుకొని యుండెను. అతని ముఖమందున్ను దుస్తులందును రాజచిహ్నములు గానవచ్చుచుండెను. అతనికి సమవయస్కుఁడగు నొకబాలుఁడింకొక యశ్వముపై నెక్కి యాతని వెంబడించుచుండెను.

రాకుమారుఁడు—చాఫాజీ! ఆపద్మినీకాంత నాకుదక్కునా? కలలోఁ గాంచినసంగతులు నిక్కమవునా? అట్టికాంత నిజముగఁ బ్రపంచముననుండి, యట్టికాంతను నేనుపరిణయమాడఁగలిగిన నేనెంతధన్యుఁడను.

చఫాజీ—నారాయణా! అట్టికాంత నీకులభ్యమైన స్నేహితులమగు మమ్ములనందరిని మఱచియెల్లప్పుడు నాకాంతతో మెలఁగుచుందువుగాఁబోలు. నన్నెన్నఁడును మఱవవలదని నాప్రార్థన.

నారా—మిత్రమా! నేనునిన్నెన్నఁడును మఱువఁజాలను. నీవునాప్రాణమిత్రుఁడవు. శుకరాంబాపుమంత్రిత్వమందున్నను మాసోదరులయందెక్కుడనురాగముకలవాఁడుగాను. అయినను పెద్దవాఁడగుటచే గౌరవనీయుఁడు. ఇకనమాముఖ్యులు నానాఫడ్నవీసు, హరిఫంతుఫడ్కే, రామశాస్త్రి మొదలగువారు. నీవుబాలుఁడవయ్యును నిన్నట్టిముఖ్యులకన్న నెక్కుడుఁగ భావించుకొనుచున్నాను.

వారట్లుకొంతదూరమేగునప్పటికి నెవరో యిరువురుఘోరాకారులు వారికిఁ గానుపించి వారియశ్వముల కడ్డమువచ్చిరి. అశ్వములు మిగుల బలిష్ఠములగుటచే నాదుర్మార్గులకుఁ లొంగలేదు. పైనుండితమఖడ్గములతో నాబాలురిరువురు నాదుర్మార్గులఁ గొట్టుచుండిరి. ఆబయంకరాకారులిరువురును గ్రిందనుంటచే వారికిగాయములెక్కుడుగఁ దగిలెను. అంతనాబాలురిరువురును వారిపైకురికి వారిని గ్రిందకూలవైచిరి. ఆదుర్మార్గులేమియుఁ జేయఁజాలక నాబాలురబారినుండి తప్పించుకొని పారిపోవయత్నించిరి. వారుబాలురగుటచే వజ్రకాఠిన్యమగుమో

టుశరీరులను బట్టుకొనలేక వారిని బోనిచ్చిరి. వారువెళ్లినపుడు బాటసారి యొద్ద బలవంతముగలాగికొనిన దంతపుపెట్టెనచ్చట వదలివేసిరి.

నారాయణరావు దంతపుపెట్టెను బైకిఁ దీసి దానిశిల్పనైపుణ్యమును గూర్చి పొగడుచుఁ దనజేబునున్న చెకుముకి రాయిచే నిప్పుఁ జేసి దీపము వెలిగించి యాపెట్టెసౌందర్యమును జూచి సంతసించుచు దానియందేమి యుండునో యని తలపోయుచు తనయొద్దనున్న చిన్నకత్తితో మూతనుదీసి యందమర్పబడియున్న జీనకవలతో నొప్పారెడి యొకచిత్రపటమును గాంచి యానందాంబోధి నోలలాడుచు ఱెప్పవాల్పక నాచిత్తరువును జూచుచుండెను. "నేడుకదా నా తీవెకాలఁదాకినట్లునే నెంతధన్యుఁడను. కలలోఁగానుపించిన యాకారమీకరండముననమరుపఁ బడియున్నదే? ఈదుర్మార్గులకీ కరండకమెట్లువచ్చినదోకదా! దీనినంతయు పరిశీలించి రేపుపయనమయ్యెదన" నితలంచి వారుభయులును యింటిమార్గమునబట్టిపోయిరి.

పీష్వానారాయణరావు వధ.

రెండవ ప్రకరణము.

" * * * *
* * * *

ముష్కరితురుష్క దుష్కర్మ మూలమునను!
భరతవర్షమా! నీకెంత పాటుగలిగె! "

సతారానగరమం దొకదివ్యభవనము కలదు. దానిచుట్టును పాడుపడియున్న బురుజులతో సుందుకోటగోడలు కలవు. కోటయంతయుఁ గూలిపోయినతరువాత లోపలిభాగము సాహుకాలమందు మరల బాగుచేయఁబడి యుండెను. ఆభవనమంతయుఁ జాలగచ్చు చేయింపఁబడిన దగుటచే నద్దమువలె తళతళ మెఱయుచుండెను. లోపలివైభవమును జూచినవారు పాడుపడియున్న బహిర్భాగమునుగాంచి కన్నీరుఁ బెట్టనివారుండరు.

దివ్యభవనమున ముందరిగుమ్మము దాటినపిమ్మట నొక గొప్పమండపము కలదు. అందు రామరాజు తనమంత్రిజనంబులతోఁ గూడి రాజకీయ వ్యవహారములు ముచ్చటించుచుండును.

రామరాజు శివాజీ సంతతివాఁడు. అయినను రామరాపు నామమాత్రనిష్ఠుఁడై యుండెను గాని వేరొండు కాదు. రాజకీయ వ్యవహారములన్నియు పీష్వాలమీదనే యుండెను. రామరాజు

కాలమందు పీష్వాలుసహితము బలవంతులుగలేరు. మహారాష్ట్ర ప్రముఖులు వేఱు రాజ్యముల నేర్పాటుచేసికొని పరిపాలన మొనర్చుకొనుచుండిరి. వారిలో ముఖ్యులు మధ్యపరగణాలలో నాగపూరు రాజధాని చేసికొని యుండు భోన్సలే, గుజరాతును పరిపాలన మొనర్చుగైక్వారు, ఇందూరు రాజధానితో పరిపాలించు హోల్కారు, గ్వాలియరును పాలించు సింధియా. మహారాష్ట్రరాజ్య మిన్నిచీలికలగుటచేఁ బీష్వాలుకూడ బలహీనులయిరి. మహారాష్ట్రనాయకులు వారిలో వారెంతమాత్ర మన్యోన్యము లేక తమరాజ్యమును బలపఱచుకొనుటకు మ్లేచ్ఛులతోఁ గూడుటకు బ్రయత్నించుచుండిరి. మహారాష్ట్రనాయకుల సంగతియంతయు రామరాజిట్లు తలపోయుచుండ, నొకనౌకరు ప్రవేశించి, రామరాజునకు సాష్టాంగప్రణామంబు లాచరించి, "అయ్యా! కొల్హాపూరునుండి తమ పినతండ్రిగారిటు వచ్చుచున్నారు." అని చెప్పెను. ఆ వృత్తాంతమున కాతఁడు కడు సంతసించి తన పినతండ్రి రాక కెదురు చూచుచుండెను.

ఇట్లుండ నాతఁడు ప్రవేశింప రామరాజెదురేగి యాతని దీసికొనివచ్చి యుచితాసనమునఁ గూర్చుండఁబెట్టి క్షేమసమాచారములారసిన తరువాత వారిష్టగోష్ఠి మాటలాడుకొనిరి. కొంతసేపైన తరువాత మహారాష్ట్రచరిత్రనుగూర్చి వారాలోచించుకొనుచుండ నాతఁడు చరిత్రాంశమంతయు రామరాజుకుఁ జెప్పఁదొడఁగెను.

"రామరాజా! మనపూర్వుల వృత్తాంతమంతయుఁ జెప్పెదను వినుము. అహమ్మద్‌నగర్ బీజపూరులందుఁ బనిజేసి ప్రఖ్యాతిఁగాంచిన షహాజీభోన్సలేకు శివాజీ జన్మించెను. ఆతఁడు జన్మించినదాది శుభప్రదంబుగఁ బ్రకాశించుచుఁ దల్లియగు జిజాభాయి వలన హిందూపురాణముల గాథల నన్నిటిని నాలకించుచు శైశవముననే విలువిద్య మొదలగు వాటిని నేర్చుకొనెను. పురాణనాయకుల గాథల వినినప్పటినుండియు నాతఁడు వారిలో నొక్కఁడుగ నుండవలెనని కాంక్షించుచుండెను.

ఇట్లుండ మొగలాయి చక్రవర్తులు బలహీనులగుచుండిరి. బేబరు హుమాయూన్, అక్బరు, జహంగీరు, షాజీహానుల కాలమందు వారి బుద్ధినైపుణ్యముచేతను, వారికి సాహాయ్యపడినవారి బుద్ధికుశలతచేతను మొగలాయిరాజ్యము గొప్పస్థితిలోనికి వచ్చెను. కాని తరువాత పరిపాలనం బొనర్చిన మొగలాయి చక్రవర్తులు బలహీనులై మతవైషమ్యముచే దుర్మార్గముల నాచరించిరి. దుష్టులను రాజ్యలక్ష్మి యెట్లాశ్రయించి యుండును—మొగలాయిలు కొంతవఱకు సన్మార్గమునఁ బరిపాలించిరి. కాని యట్టి రోజులు కొద్దికాలములో మారిపోవుటచే రాజ్యమందుఁ గలవర ముద్భవించెను.

శివాజి మొగలాయిల హీనస్థితిని గాంచి తాను తన భుజశక్తివలన రాజ్యమును సంపాదించి యొక వీరుఁడు కాఁ

దలంచి తగు ప్రయత్నములు చేయుచు నెట్టి కృత్యములకైన వెఱువని కొందఱు బాలురను జేర్చుకొని చుట్టుప్రక్కల నున్న చక్రవర్తిదుర్గములను, బీజపూరు నవాబు దుర్గములను బట్టుకొనుచుండెను.

శివాజి బీజపూరు సుల్తానుకోటలను గొన్నిటిని బట్టుకొని యచ్చటి జనులను బాధించెను. అందులకు సుల్తాను కోపించి అప్‌జుల్‌ఖా ననుతన సేనానాయకునికి గొంతసైన్యమిచ్చి శివాజీపైకిఁ బంపెను. శివాజీ అప్‌జుల్‌ఖాన యొక్క సేననుగాంచి యాతనితో యుద్ధమొనర్చుటకు భయమంది యెట్లయిన నాతని బారినుండి తప్పించుకొన యత్నించుచు నాతని యొద్దకేఁగి, "మిత్రమా! నాకు మీతో యుద్ధము చేయుట కించుకయు నిష్టములేదు. తమవంటివారితో మైత్రి గలిగియుండుట నా ముఖ్యోద్దేశము. మీరు నాగృహమున కీనాఁడు విందునకుఁ దయచేసి నన్నానందింపఁ గోరుచున్నా" నని తియ్యనిమాట లాతనికిఁ జెప్ప ఖాన్ పొంగిపోయి శివాజీ మాటల కమితానంద భరితుఁడై యాతనిమందిరమున కేఁగెను. శివాజీయు ఖాన్‌యం దెక్కువ ప్రేమను నటించుచు నాతని నాలింగన మొనర్చుకొని తన హస్తమున గుప్తముగా నిముడ్చుకొనియున్న పులిగోళ్ళతో నాతనిఁ జీల్చి చంపివేసెను.

జరిగిన సంగతియంతయు నత్యద్భుతముగ నుండెను. ఖాన్ కుజరిగిన యవమానమును బీజపూరు సుల్తాను విని శివాజీని యెట్లుజయింపనగునని పరిపరి విధముల నాలోచించుచుండెను.

మొగలాయి చక్రవర్తి మొదట శివాజీసంగతి యించుకయుఁ బాటింపలేదు. కాని కొంతకాలమగునప్పటికి యాతని యౌన్నత్యమునకు భయపడి మొగలాయి చక్రవర్తి శయిస్తాఖానును శివాజీ పైకిఁ బంపెను.

శయిస్తాఖాను శివాజీని నవలీలగా జయింపగలనని తలఁచుచుండెను. కాని శివాజీ కడుజిత్తులమారి. ఆతఁ డిట్టివారిని లక్ష్యము సేయునా? మాయోపాయమున నాతఁడు బ్రాహ్మణవేషమును దాల్చి శయిస్తాఖాన్ పరుండియున్న గది యొద్దకు వెళ్ళి జ్యోతిష్కునివలె నటించుచు నానుపానులఁ గని పెట్టి రాత్రివేళ తన జట్టుతో గోటను బ్రవేశించి శయిస్తాఖానును బెదరగొట్టి యాతని సేనలం దల్లకల్లోలము గావించెను. శయిస్తాఖా నిట్లు సివాజీచే వంచింపఁబడి తన ప్రభువుయొద్ద కేఁగెను.

అట్లు శివాజీ మాయోపాయముచేతను, తన బలపరాక్రమాదులచేతను రాజ్యమును సంపాదించెను. చక్రవర్తి యాతని సంగతిఁ గాంచి యుద్ధమునకువచ్చి యాతనిని ఖయిదీగాఁ దీసికొనిపోయెను. కాని యాతఁ డందు జాలకాల ముండలేదు. మిగుల నుపాయ శాలురగు నాతని మిత్రులు సాహాయ్యముచే నాతఁ డాచెరనుండి తప్పించుకొని తన నగరమును బ్రవేశించి సింహాసనాసీనుఁడై రాజ్యపరిపాలన మాచరించెను.

ఆహా! ఆమహానుభావుని బలపరాక్రమాదులచేత మరల స్వదేశ రాజ్యమేర్పరుపఁబడినది. మ్లేచ్ఛులనుండి హిందూదేశము సంరక్షింపఁబడి కొంతకాలము హిందూపరిపాలనము లోనికి వచ్చెను. ఆ మార్పును గాంచి హిందూమాత పడిన సంతసమింతయని చెప్పఁజాలము. కాని యాసౌఖ్యము కొలదికాలములోనే భగ్నమాయెను. సివాజీ కుమారుఁడు, మనుమఁడు మొదలగువారి పరిపాలన యందు తగిన కట్టుదిట్టము లేకపోవుటచే రాజ్యము బలహీనమాయెను. సివాజీ మనుమఁడగు సాహూ కాలమందు రాజు నామమాత్రమున కుండుటచే వ్యవహారములన్నియు మంత్రు లగుపీష్వాల హస్తగతములై యుండెను. సాహూ మరణానంతరమందు పీష్వాలు పరిపూర్ణ యధికారమును బొంది విరాజిల్లుచుండిరి.

మహారాష్ట్రులయం దైకమత్యము లేక వారి రాజ్యము పెక్కు చిన్న రాష్ట్రములుగ శిథిలమగుటచే సరియైన బలమే రాజ్యమునకును లేక రాజ్యమంతయు నరాజకముగనున్నద"ని యాతఁడు చెప్పుచున్నమాటలన్నియు రామరాజు విని పట్టరాని వికారము మనమున నుద్భవింప నిశ్చేష్టుఁడై యుండగా నాతఁడు కొంతసే పచ్చటనుండి యావలకు వెళ్ళిపోయెను. రామరాజొంటరియై యుండి తనలోఁ దానిట్లు తలపోయఁ దొడఁగెను.

"హిందూమాతా! నీ కెట్టి యిక్కట్టులు సంభవించుచున్నవి? నీ పుత్రులలో నొక్కఁడును సరియైన పరిపాలన

మందు లేకుండెను గదా? స్వదేశీరాజు లందఱును మహమ్మదీయులకు లోనై యడుగంటిరి. జయచంద్రా! యెంత దౌర్జన్యమొనరించితివి? నీ దౌర్జన్యమునుబట్టియే దేశమాతకిట్టి యిక్కట్లు గలిగినవి. ఏవిధముచేతనైన నేను నా రాజ్యమును బలపఱచుకొనవలయును. మహారాష్ట్రులందు సాంఘీభావము వొడముటకుఁ దగిన యత్నంబులు గావింపవలయు"నని కొంతసేపేమేమో యాలోచించి ప్రొద్దు పోవుటచే లోపలికేగి తనపినతండ్రితో భుజించి శయనించెను.

మూడవ ప్రకరణము.

"సహగమనము పతివ్రతాలక్షణము"

పూనానగరమందు మాధవరావు పీష్వా యధికారముఁ బొంది ధర్మము నాలుగుపాదముల నడచునట్లు రాజ్యమును బరిపాలించుచుండెను. మాధవరావుయొక్క యాహవపరాక్రమ సామర్థ్యంబు లతిశయ శ్రేష్టంబులైన వైనను యతని సత్పరిపాలనా దీక్షయే యాతని పూర్వపు పీష్వాల యధికారముకంటె గౌరవనీయంబును వర్ణనీయంబునై విరాజిల్లుచుండెను. దుర్బలులను దుర్మదాంధులనుండియు, 'దరిద్రులను

ధనాధికులనుండియు, సన్మార్గులను దుర్మార్గులనుండియు రక్షించుటకతని భుజము వజ్రాయుధంబై సంఘనిర్మాణమం దవకాశమున్నంతవఱకు ధర్మము నందరికిసమముగఁ బంచి యిచ్చుచుండెను. మాధవరావు రాజ్యాంగ నిర్మాణమం దేక్రొత్త పద్ధతుల నేర్పరుపలేదు. ఉన్ననిర్మాణమునే బాగుచేసి యందలి లోపములను జాలవఱకు తొలగింపఁ బనిచేసెను.

అతని పరిపాలనా దార్ఢ్యత ప్రథమమునందు సకారాంబాపు సాహాయ్యమున విజృంభించెను. ఆ వృద్ధ మంత్రి ప్రఖ్యాతి యాతని యౌవన యజమానుని సామర్థ్యముల నతిశయించి వానిప్రకాశమును రాహుగ్రహమువలె మ్రింగివేయుచు వచ్చెను. కార్యనిర్వహణమంతయు మంత్రిపై నుంటచే మాధవరావు పేరు పైకివచ్చుటలేదు. కాబట్టి మాధవరావు వృద్ధ మంత్రికి విశ్రాంతివేతనమిచ్చివేసి రఘునాథరావును తనరాజ్యమునుండి తొలగించి తన యిచ్చవచ్చినట్లు బరిపాలించుచుండెను.

ఆతఁడు గూఢచారులనియమించి యంతరంగ బహిరంగ వృత్తాంతముల నెల్ల నద్భుతముగను, శీఘ్రముగను, విశ్వాసపాత్రముగను సంపాదించుచు నాపదలకెల్ల సర్వసంసిద్ధుఁడై ప్రజలఁ బాలించుచు చతురోపాయ నాయకుఁడై విక్రమార్కునివలె నాచంద్ర తారార్క కీర్తిసాంద్రుఁడై విలసిల్లె. పాపము! మాధవరావు మిగుల బుద్ధినైపుణ్యముగలవాఁడైనప్పటికిని దీర్ఘ

కాలము పరిపాలనఁ జేయలేదు. ఆతనిశరీరమున క్షయరోగము ప్రవేశించుటచే రాజకీయ వ్యవహారములను సవరణ జేసికొను స్థితియందు లేక తనకు మరణము కొద్దికాలములో సంప్రాప్తమగునని తలఁచి తనపినతండ్రి యగు రఘునాథరావు సాహాయ్యము లేక తనతమ్ముఁడగు నారాయణరావు వ్యవహారములఁ జూచుకొనఁ జాలఁడని తలఁచి రఘునాథరావును బిలిపించి రాజ్యమాతని కప్పగించెను. మాధవరావున కంతకంతకు వ్యాధి యధికమై యిరువదియెనిమిదవ వత్సరమున నాతఁడు పూనాకు పదమూఁడు మైళ్ళదూరమున నున్న థీయూరునందు 1771 వ సంవత్సరము నవంబరు 18 వ తేదీని మృతినొందెను.

పూనానగర మెచ్చటఁ జూచినను నల్లకల్లోలముగ నుండెను. ఒక నెలనుండి గొప్ప తోకచుక్క యొకటి గానవచ్చుచుండెను. జ్యోతిష్కు లదిగాంచి మహారాష్ట్రరాజ్యమునకహితమును సూచించుచున్నదని చెప్ప మాధవరావు భార్య యగు రామాభాయి మిగుల విచారించి దోషపరిహారార్థము పూజలు గావించుచుండెను.

ఎన్ని పూజలు గావించిననేమి? ఎన్ని ధర్మములు చేసిననేమి; పాప మాయువతికి వైధవ్యము దప్పినదికాదు.

ఆకాంత తనకుఁ గలిగిన దుస్స్వప్నములఁ గాంచియు దుశ్శకునములఁ గూర్చియు విచారించుచుండ తన భర్త యుద్దం

తమాషాకు వెల్లడియాయెను. మొదలునరికిన వృక్షమువలె నాకాంత పుడమిపైఁబడి మూర్ఛపోయెను.

పూనానగరమంతయు దుఃఖసముద్రములో మునిఁగిపోయినది. గోపీభాయి తన కుమారుని మరణమును విని గుండె బ్రద్దలగునట్లు విలపించుచుండెను. శుకారాంబాపు, నానాఫడ్నవీసు, హరిపంతుఫాడ్కె మొదలగువారందఱు నారాయణరావును దగ్గఱఁ జేర్చుకొని బాలుఁడగునాతని నోదార్చుచుండిరి.

పాపము! నారాయణరావు రాత్రి యొంటరియై తన గదియందుఁ బరుండి యుండెను. అతని ప్రాణమిత్రుఁడగు చాఫాజి దగ్గఱనే యింకొక మంచముపైఁ బరుండి యుండెను. నారాయణరావున కేమియుఁ దోఁచకపోవుటచే నాతఁడు లేచి కూర్చుంచి "చాఫాజీ" యని పిలిచెను. చాఫాజీ నిద్రనుంటచేఁ బలుకలేదు. అంత నారాయణరావునకుఁ బట్టరాని దుఃఖముద్భవింప, "అన్నా మాధవా! మనమిద్దరము రామలక్ష్మణులకన్న నెక్కుడుగ నున్నారము. అట్టి నన్ను నీవు బాసిపోవుట న్యాయమా? నీవుపోయిన నేను జీవములతో నుండగలనా? నన్నుఁగూడ నీతోఁ దీసికొని పొమ్ము. మన తండ్రి బాల్యమునందే గతింప నాకు నీవు విద్యాబుద్ధులు గరపి సన్నభివృద్ధికిఁ దెచ్చితివి. నేను నిన్ను విడిచి యుండఁజాల. నన్నీఘాతుక జం

తువునకు సరివచ్చు' రఘునాథున కప్పగించితివా? ఆతనికి రాజ్యకాంక్ష మెండు. సకలోపాయముల నెఱుఁగు నిన్నే బాధింప యత్నించిన నాదుర్మార్గుఁడు నన్ను సరిగాఁ జూచునా? యని విలపించుచుండ చాఫాజీలేచి, "నారాయణా! నీ విట్లు దుఃఖించుట భావ్యముకాదు. ఎంత విచారించినను ఏమియు లాభములేదు. కాబట్టి ధైర్య మవలంభించుట కర్తవ్యము" అనెను.

మరునాడు నారాయణరావు తన సోదరున కగ్ని సంస్కారములుఁ గావించుచు నాతని బాల్యమరణమునకుఁ గడు కుందుచుండెను.

.పూనాలో ప్రజలు గుంపులుగుంపులుగ శ్మశానవాటికకు బోవుచుండిరి. పూనానగరమంతయుఁ గన్నీరు విడుచుచున్నది. మాధవరావుయొక్క మరణముకన్న వేయిమడుంగు లెక్కుడుగ నాతని భార్య యగురమాభాయి సహగమనమునకై విలపించుచుండిరి. ఇట్లుండ నొక పల్లకి యచ్చటికి వచ్చెను. అప్పుడొక బంగారు తునకను దిక్కరించు మేనుగల యొక కాంత పల్లకి వెలువడి యీవలకు వచ్చెను. పెళపెళ యనుగొప్ప ధ్వనులు వినవచ్చుచుండెను. చితినుండి యగ్నినాలుక లాయువతికిఁ జేయూఁత యొసగుచున్నవో యనునట్లు పైకి లేచుచుండెను. అప్పుడాకాంత తన భర్తచితికి ప్రదక్షిణము లాచరించి యందు దురికెను.

ఆహా! అట్టి యకాలమరణములు కనులారఁ గాంచి యోర్వఁగలమా? ఆ విషయమునఁ బాటుపడి మన దేశమునఁ బ్రబలిన సహగమనఘోరాచారంబును దొలఁగించి మహోపకారంబుఁ గావించిన రామ్ మోహన్ రాయి మొదలగు సంఘసంస్కరణ కర్తలు కడువందనీయులు. ఆమహాత్ములను బట్టియే కొంతవఱకట్టి ఘాతుకకర్మంబు లడుగంటినవి.

నాలుగవ ప్రకరణము.

" మొదట వరించినవానిని వదలి యన్యుని వరించుట
పతివ్రతల ధర్మముకాదు. "

పూనాకుఁ బెక్కుమైళ్ళ దూరమున నున్నయిందూరునందు హొల్కారు రాజ్యస్థాపనము జేసికొని రాజ్యమును బరిపాలించుచుండెను. ఆతనికి ముఖ్యస్నేహితుఁడై యుద్ధవ్యవహారములం దెక్కుడు సాహాయ్యుఁడై యున్న రామ్‌జీయు, రాజకీయ వ్యవహారములం దెక్కుడు శ్రద్ధవహించి మంత్రిత్వమును వహించియున్న విశ్వాసరావును గలరు. వారు బాల్యమునుండియు హొల్కారు మిత్రులగుటచే వారిలోవారికెక్కుడనురాగము కలదు. రామ్‌జీ మిగుల పరాక్రమవంతుఁడగుటచే

హొల్కారు సేనయందు ముఖ్యనాయకుఁడుగ నుండెను. ఆతఁడు గొప్పగొప్ప యుద్ధములలోఁ బనిచేసిన వాఁడగుటచే మిగుల యారితేరిన యోధుఁడు.

1761 సంవత్సరములో మూడవ పీష్వాకాలమం దాఫ్గన్ దేశ పమీరు హిందూదేశముపైకి దండెత్తివచ్చెను. అపుడు మహారాష్ట్రులలో నన్యోన్యము లేకపోయినప్పటికిని ఆఫ్గను అమీరునుండి తమ్ములఁ గాపాడుకొనుటకు మహారాష్ట్రనాయకులందఱును వారివారి సేనలను సమ్మేళనము గావించుకొనిరి. మల్హారిరావు హొల్కారు గొప్పసేనను జేర్చి తన మిత్రుఁడగు రామ్‌జీతో మహారాష్ట్ర సైన్యమును జేరెను. విఠల శివదేవుఁడు, సదాశివరావుబాపు, విశ్వాసరావు, జస్వంతరావు, పవారు, మల్హారిరావు హొల్కారు సిందియా మొదలగు వారందరును జేరి పీష్వా యగు బాలాజీబాజీరావు యాధిపత్యముక్రిందనుండి శత్రురాజును బానిపట్టుయొద్ద కలసికొనిరి. అచ్చట ఘోరయుద్ధము జరిగెను. కాని ఆ యుద్ధమున మహారాష్ట్రు లమీరుచే జయింపఁబడిరి. ఆ యుద్ధమందు రామ్‌జీ యెక్కుడుగ పోరి హొల్కారు దయకుఁ బాత్రుఁడాయెను.

మల్హారిరావు తదనంతరము తుకాజీ ప్రభువాయెను. ఆతఁడుకూడ రామ్‌జీ విశ్వాసరావులం దెక్కుడనురాగముఁ గలిగియుండెను కాని విశ్వాసరావు కొద్దికాలములోనే మృతి

నొందుటచేఁ దుకాజీ పరమమిత్రుఁడును విశ్వాసరావు కుమారుఁడు నగుశంకర్ శర్మ మంత్రిపదవిని బొందియుండెను.

ఒకనాటి సాయంకాలమున మందమలయానిలము వీచి ప్రజల కానందదాయకముగ నుండెను. సూర్యకిరణజాలము మిగుల సంతోషదాయకమైయుండి ప్రపంచమంతయు బంగారు వన్నెగలిగి రాజిల్లుచుండెను. అట్టి సమయమున నొక యువకుఁడు రామ్‌జీయింటికేగి "రామ్‌జీ" యని కేక వేసెను. లోపలినుండి, "ఇంట లేర" ని మృదుమధురస్వర మొక్కటి వినవాయెను. ఆ ధ్వని విని యాతఁడు పులకాంకితుఁడై ధ్వని యెవ్వరిది యని యాలోచించుచు నాలుగడుగు లీవలకువచ్చి వెనుకవెనుకకుఁ జూచుచు నడచుచుండెను.

పరులెవ్వరైన వచ్చి గుమ్మముయొద్ద పిలిచిన గుమ్మముయొద్దకు వచ్చి చూచుట చిత్తనైసర్గికము గదా?

అందుచే నామృదుమధురగాత్రి తలుపుయొద్దకు వచ్చి తొంగి చూడ నాయావనవయస్కుఁ డామెకుఁ గానుపింపనామె యావలకు వెళ్ళిపోయెను. ఆతని కొక్కసారి మెఱుపు మెఱసినట్లాయెను. ఆ సుందరి యెవ్వరై యుండనోపు నని యాతఁ డాలోచించుచుండెను. రామ్‌జీ కిట్టి పుత్రిక యున్న వృత్తాంత మాతనికిఁ దెలియదు.

ఆతని చూపులవలను యనుమానాస్పదమగు నడకలవల

నను యాతనికి తన యందనురాగ మొదవినట్లు గంగాబాయి తలఁచి పరపురుషునికంటఁ దాను బడినందులకు కమనగచుచుండెను. శంకర్‌శర్మప్రభువు ముఖ్యస్నేహితుఁ డగుటచే నాతనినుండి, తమకేమి యిక్కట్లు కలుగునోయని యామె విచారించుచు నారాత్రియంతయు నిద్రలేకయుండెను. ఆమె మనసు పరిపరి విధంబుల బోవుచుండెను.

"అయ్యో! నాసోదరుఁడు పోయి చాలకాలమైనది. ఇంకను రాకపోవుట కేమికారణమై యుండనోపు. నా ప్రాణసఖుని శత్రులెవ్వరైన నా సోదరునకు హానిఁ జేయరుగదా? నాచిత్తచోరుఁ డగునారాయణరావు చరిత్ర విని యాతని పటముఁ గాంచినప్పటినుండియు నాకు నిద్రవచ్చుటలేదు. హారమందించుకయు హితవులేదు. ఆ మోహనాకారుఁడు నాకు దక్కునా? ఆతఁడు నాకు లభించిన నేనెంత ధన్యురాలను ఆహా! అందని మ్రానిపండ్లకే నాశఁజెందుచున్నాను. ఆతఁ డెక్కడ? నే నెక్కడ? సామాన్యకాంతనగు నన్నాతఁడు గారవించునే?. యని పరిపరి విధంబులఁ దలపోయుచు పరుండి తిరిగి యులికిపడి లేచి "అయ్యో! శంకర్ శర్మ నన్ను తన్ను వరింపమని బలవంతముచేయుచున్నాడే? తుకాజీ యాతని దుర్నయమునకుఁ దోడ్పడుచున్నాడే? నే నేమిసేయుదును?" అని దిక్కులు పరికించిచూచి కల యని మరల పరుండెను. ఈవిధముగ విపరీతము

లగుస్వప్నము లామెకారాత్రియంతయుఁ గలుగుచుండెను.

ఇట్లుండ కొంతసేపునకు సూర్యుని రాకను సూచించు దూతయోయన వేగుచుక్క పొడముచుండెను. అంత కొంతసరికి పక్షులు తమ కులాయములను వదలి ఱెక్కలతో ధ్వనులుచేయుచు నావలకు వచ్చుచుండెను. అప్పు డాయువతి రాత్రియంతయు పూర్తిగా నిద్రలేక పోయినను పెందలకడనే లేచి సూర్యునిరాకకై జూచుచుండెను. ఇట్లుండ బాలసూర్యుఁడాతని హస్తములచేఁ బ్రపంచమునంతయు నలమివేయుచుండెను.

ఇట్లుండ రామ్‌జీ లేచి యీవలకువచ్చి తన కుమార్తెను జూచి ముఖచర్యనుబట్టి యామె మనమందుఁ గ్రొత్తకలవరముద్భవించినట్లు తలఁచి యామెను జేరజీరి, "అమ్మా! నీవిట్లు వ్యాకులచిత్తవై యుంటకుఁ గారణమేమి? ని న్నీవత్సరమున నెవ్వనికో తగినవరునకిచ్చి వివాహముచేయ నున్నాను. మనకు సందర్భ మగువారిలో నీయిచ్చవచ్చినవానికి నిన్ను పరిణయమొనర్పఁ దలఁచియుంటిని. అట్టి నీకిట్టి మనోవైక్లబ్యమునకుఁ గారణమేమి? నారాయణరావు విషయమై నేను తగు ప్రయత్నంబులు చేయుచుంటినిగదా? కృష్ణాజీవెళ్ళి చాలకాలమైనది. "అమ్మా! నీ వేమియు మనమునందు విచారింపవలద" ని యామెను బుజ్జగించి యాతఁడు విధిక్రమంబున హోల్కారు యొద్దకేఁగెను.

హోల్కా రతనిగాంచినంతనే పూర్వముకన్న నెక్కుడుగ మర్యాదలాచరించెను. శంకర్‌శర్మయు రామ్‌జీయం దనురాగము నెక్కుడుగ సూచించుచుండెను. రామ్‌జీ వారిసంగతియంతయు జూచుచు, నాగియం దుద్భవించిన క్రొత్తమార్పునుగూర్చి యాలోచించుచుండ తుకాజీ శంకర్‌శర్మలు రామ్‌జీతో కొంతవఱకు రాజకీయ వ్యవహారములనుగూర్చి ముచ్చటించుచుండిరి.

కొంత సేపైనతరువాత శంకర్‌శర్మ రామ్‌జీని "మీకు కుమార్తెలు కలరా?" యని యడిగెను. అందులకు రామ్‌జీ "శంకర్‌శర్మా! నాకొక కుమార్తెకలదు. ఆమెకు తగినవరుని జూచి యీసంవత్సరమే వివాహము చేయఁ దలఁచుచున్నాన" నెను.

ఆ మాటలు వినినంతనే శంకర్‌శర్మ ముఖమం దొక విధమైన యానంద ముద్భవింప నాతనితో, "అయ్యా! నీకు మొదటినుండియు మాయం దెక్కుడు గౌరవము గలిగియుంటివి. నాతండ్రి తమ పరమమిత్రుఁడు. కాబట్టి మనకు స్నేహబంధమునకుఁ దోడు బంధుత్వబంధముకూడ నుండిన బాగుగనుండునని తోఁచుచున్నది. కావున నాలోచింపుము" అనెను.

రామ్‌జీ, శంకర్‌శర్మ తన కుమార్తెను వివాహము చేసికొన నెంచుచున్నాడని తలఁచి సంతసించెను. కాని యేమికార

ణముననో రామ్‌జీ కొంతసే పాలోచించి "మీరు నాకుమార్తెను వివాహమాడిన నే నెంతధన్యుఁడను. ఈసంగతి నాకుమార్తెకుఁ దెలియఁబరచి యామె యభిప్రాయమును బొంది వివాహ మొనర్చెద" నని చెప్పి వెడలిపోవుచు, "మంత్రి యగుశంకర్‌శర్మ నాకుమార్తెను వివాహమాడ నెంచుటచే నేను సంతసించుచున్నాఁడ. కాని యామె నారాయణరావును వరించినట్లు సూచించుటచే నాతనికి వర్తమానము పంపితిని. ఆ కార్య మెట్లగునో? పీష్వా యగునారాయణరా వీమెను పాణిగ్రహణము గావించుకొనుట కొప్పుకొనునో? నాకేమియు తెలియకున్నద" ని యనుకొనుచు తన యింటి కేగెను.

ఆనాఁడు గంగాబాయి కేమియు మనమందు స్థిమితము లేకపోవుటచేఁ దల్లి యెంతచెప్పినను, భోజనముచేయక తండ్రి వచ్చువఱకును వేచియుండి తండ్రితోఁబా టామెయు భోజనమునకుఁ గూర్చుండియుండెను. వారట్లు భోజనమునకుఁ గూర్చుండియుండి యిష్టగోష్టి మాట్లాడుకొనుచు, "మన మంత్రియగు శంకర్‌శర్మ మన గంగాబాయిని వివాహమాడు యభిప్రాయ మందున్నట్లున్నాఁడు. కాన నేను ధన్యుఁడను. పీష్వా మనసంబంధము నపేక్షించుట కడు కష్టము. కాబట్టి మన మాయాశను వదలుకొని యీతనికిచ్చి వివాహమొనర్చిన బాగుగనుండునని తోఁచుచున్నది. మన గంగాబాయి మంత్రిభార్యయై సకల

సౌఖ్యములఁ బడయునని యానంద ముప్పతిల రామ్‌జీ పలికెను. అందులకాతని భార్యయు కడు సంతసించెను.

కాని యేమి కారణముననో గంగాబాయి ముఖమందు కళలు తగ్గుచుండెను. తండ్రియెదుట నామె యేమియు మాటాడఁజాలక యుండెను.

ఇట్లుండ తల్లియామె మనోవైక్లబ్యమును గ్రహించి "అమ్మా! నీవిట్లు నిరుత్సాహివై యుంటకుఁ గారణమేమి?" అనెను.

"అమ్మా! నా మన మానారాయణునిపై నున్నది. నామోహాంకుర మప్పుడే నొకరిపై నాటఁబడియుంటచే నే నన్యులను వివామాడజాలన" నెను.

"అమ్మాయి! యిపుడు పీష్వాల గౌరవమంతయు పోయినది. ఇపుడు మహారాష్ట్రప్రముఖులలో నగ్రగణ్యుఁడగు హోల్కారుయొద్ద మంత్రిగనుండి రాజ్యమంతయు తన యిచ్చవచ్చినట్లు పరిపాలించు శంకర్‌శర్మ నిన్నువరించియుండ నీవల్లకొనుట భావ్యముకాదు. ఆలోచించుకొమ్ము. రాఁబోవు యదృష్టమును బోనాడకుము" అని తలి దండ్రులు చెప్పిరి.

"ఓ. జననీజనకులారా! మీరు వేరే చెప్పవలయునా? మొదట వరించిన వానిని వదలి యన్యుని వరించుట పతివ్రతల ధర్మముకాదు. కాబట్టి నాయిష్టప్రకార మాచరించుటకు సెల

విందు. మీరు నాయాశల భంగంబు నొందించి నన్ను దుఃఖ సాగరములఁ బాలుచేయవలదని మిమ్ములఁ బ్రార్థించుచున్నదాన. నారాయణరావు చరిత్ర వినినప్పటినుండియు నా మనమాతనియందు లగ్నమైనది " అని గంగాబాయి పలికెను.

అందులకా తలిదండ్రులు, " నీవు నారాయణరావును వరించుట నిశ్చయమేమై యుండవచ్చును. ఆతఁడు నిన్ను గారవించునా? మాకేమియుఁ దోఁచుటలేదు. ఎక్కడిపూనా? ఎక్కడిఇందూరు? ఇంతేకాక తిన్నెవఁచు నను యాశఁ జెంది యున్న శంకరశర్మ యీసంగతి విని యేమనునో? మాకేమియుఁ దోఁచకున్నది. మాకు " ముందునకుపోయిన నూయి, వెనుకకుపోయిన గోయి " యన్నట్లున్నది. అయినను దైవయత్నమెట్టులున్నదో యట్లగు " నని పలువిధముల తలపోయుచుండిరి.

అయిదవ ప్రకరణము.

క౦. ప్రియములు వాయుటయును న।
ప్రియములు వెసబొందుటయును బెల్లుఁగ నగుఁ ద।
త్క్రియలందు మూఢమతికి హృ।
దయతాపము వాయదెపుడుఁ దరికొనిమంటన్.

(మహాభారతం, అరణ్యపర్వం ౫. ఆ.)

" ఆహా! గృహాము వదలినదాది నాకన్నియు నిక్కట్టులే కలుగుచున్నవి. నాచెలియ యెట్లున్నదో? ఆమె నారాకకై యెదురుచూచుచుండును. నాప్రయత్నము లన్నియు నిట్లు భగ్నమగునపుడు నే నేమిచేయఁగలను? అయినను నారాయణరావును గాంచుటకుఁ దగుప్రయత్నంబులు గావించెదను. ఆతనికి నే నేమిచెప్పుదును? కరండక మా దుర్మార్గులు హరించిరి. వారు దాని నేమిచేసిరో కదా? " యని తలపోయుచు నొక పురుషుఁడు పూనావీధులందుఁ దిరుగాడుచుండెను.

పూనాయందు గొప్ప కోటకలదు. దానిచుట్టును బ్రాకారము కలదు. ఆప్రాకారమధ్యమునఁ గోటకుఁ జుట్టును నలుప్రక్కలందును దివ్యభవనములు కలవు. అందు రాజబంధువులు నివసించియుందురు. రఘునాథరావుతన భార్యయగు యానందాబాయితో నొక మందిరమున వసించియుండెను.

మాధవరావు చనిపోయిన తరువాత నారాయణరావు సతారాకేగి రామరాజుయొద్ద పీష్వాదుస్తులను బడసి పూనాకు వచ్చెను.

రఘునాధరావు నారాయణరావుయందుఁ గొలదియనురాగము గలిగియుండినను మత్సరమునకు నిలయమగు యాతని భార్య యానందబాయి యాతనియందసూయతఁ గలిగియుండెను. అందుచే నారాయణరావు తల్లి యగుగోపీబాయి యానందాబాయి యందుఁ గక్షవహించి యుండెను.

బహుమత్సరయుతురాలును, అతిసాహసురాలు నగు యానందాబాయి రఘునాధరావును యాశాకోపములఁ బంతివలె నాడింపకున్న నతఁ డన్నకుమారుని యుద్దేశముతో నేకీభవించెడువాఁడే.

నారాయణరావును, పినతండ్రి యగురఘునాధరావును కొంతకాలము వఱకును పైకేవిరోధంబులును లేకనే యుండిరి. కాని తోడికోడండ్రైన నారాయణరావు తల్లియొక్కయు, రఘునాధరావు భార్యయొక్కయు కయ్యాటములును మంత్రులయీర్ష్యలును నెట్టి వివేకసంపన్నులకైన భేధములు పుట్టింపఁగలవనుటకించుకయు సందేహము లేదు.

ఆనందాబాయి యొకనాడొంటరియై యుండి తాను రాజప్రతినిధి భార్యయైనను దనపై నించుకయు గౌరవముంచక

గోపీబాయి తన్ను తిరస్కరించుచున్నదని తనలోఁ దాను విచారించుచుండ నెవరో యిరువురు పురుషు లామెకుఁ గాన్పించిరి.

వా రామెనుగాంచి నమస్కరించి నిలువఁబడిరి. ఆనంద జేరఁజీరి సంగతినంతయు నడిగెను. "అమ్మా! మే మారాత్రి పడినపాట్లు దైవమునకెరుక. మే మారాత్రి తమయొద్ద సెలవు తీసికొని యీపట్టణమునకుఁ గొంతదూరమున యిందూరు మార్గమునఁ గాచియుంటిమి. ఆరాత్రి మేము పడినయవస్థఁ దలఁచికొనిన గుండె బ్రద్దలగుచున్నది. ఆ కటికరాలయందు విషకీటకములనక, దుష్టజంతుజాలమనక మేము తిరుగాడుచుండ కొంతసేపటికి వర్షపవనములు మమ్ముల నెదుర్కొనినవి. ఆసమయమున మేము పూర్ణముగ మా ప్రాణములపై నాస వదలుకొంటిమి. కాని దైవకృపవలన మిమ్ములఁ గాంచఁగలిగితిమి. కొంతసేపటికి వర్షమంతయును దగ్గి యాకసము నిర్మలమాయెను. మేము మీయాజ్ఞ చొప్పున నారాయణరావును బట్టి వధించుటకు వేచియుంటిమి. కాని యేమియు లాభము లేకపోయెను. మే మట్లుగాచియుండ నెవఁడో యొకఁడొక కరండమును హస్తమందుంచుకొని యామార్గమున వచ్చుచుండెను. అంత మే మాతని బట్టుకొని యాతని యొద్దనున్న యాచిన్నిపెట్టెను దీసికొంటిమి. అని వారు చెప్పుచుండ నెవఁడో యొకపురుషుఁడావలవైపున నొక యరుగుపైఁ బరుండియుండి యా చెప్పునుడువుల నతియాతురతతో వినుచుండెను.

ఆనందాబాయి వారిని "ఆపెట్టెయేది" యని యడిగెను. అందులకువారు "అమ్మా! ఏమిచెప్పనగును. మేమాసందుగు యొక్క నైపుణ్యమునుగూర్చి యాలోచించికొనుచుండ నారాయణరావు చాఫాజీ లక్కడకు గుఱ్ఱములపై వచ్చిరి. మేమెంత ప్రయత్నించినను వారిని గాయపరుపఁ జాలకపోతిమి. వారిరువురును సింగపు పిల్లలవలె మాపై కురికి మమ్ములఁ గాయపఱుప వారు మమ్ముల గుర్తింపకుండ మేము పరుగెత్తితిమి. పెట్టె నారాయణరావు హస్తములఁ బడినది." అని చెప్పిరి. ఆనంద వారిని వారి [illegible]మునకు దూషింప వారావలకుఁ బోయిరి.

ఆవలనున్న పురుషుఁడు సంగతినంతయు నాలకించి, "ఆహా! దైవసంకల్ప మిట్లుగా నుండవలెను. కాకున్న కిరాతుల హస్తమునఁబడినయాసందుగు గమ్యస్థానమున కెట్లుచేరగలుగును. అని తలఁచి పరమానందభరితుఁడాయెను.

"ఎన్ని ప్రయత్నములు చేసినను నారాయణరావు వధింపబడుటలేదు. ఆతఁడు బ్రతికియున్నంతకాలము మాకు స్వాతంత్ర్యముండదు. ఎంతవఱకిట్లు కాలము గడుపవలయును--మాధవరావు కొంతకాలము నాభర్తను రాజప్రతినిధిగనుంచి తరువాత యాతనిఁ దొలగించి తానే ప్రభువాయెను. ఇపుడు తిరిగి పదవి వచ్చినదని సంతోషించిన నేమి లాభము--నారా

యణరావు మాధవరావుకన్న తక్కువవాఁడా! ఈతఁడు కూడ తన తల్లి యాలోచనలకును, మంత్రులగు నానాపడ్నవీసు, హరిపంతుఫడ్కే, రామశాస్త్రి మొదలగువారి మంత్రతంత్రములకును లోనై నాభర్తను లెక్కఁజేయడు. కాబట్టి తగిన పని గావింపవలయును."

అని యానందాబాయి యాలోచించుచుండ నిదివరలో వచ్చివెళ్ళిన పురుషు లిరువురును తిరిగి యింకొక క్రొత్తపురుషునితోఁ బ్రవేశించిరి. ఆనందాబాయి యా క్రొత్తపూరుషుని గాంచి "ఆతఁ డెవ్వఁడ" ని వారి నడిగెను. "ఈదుర్మార్గుఁడిచ్చట పొంచుండి మన సంగతులన్నియు వినుచున్నాడు." అని వారు చెప్ప, నామె మండిపడుచు యాక్రొత్తపురుషుఁ డేదియో చెప్పుచున్నను వినక నాతనిఁ గారాగృహవాసునిగఁ జేయ నాజ్ఞయిచ్చెను. వెంటనే యమభటులను బోలు యాదుర్మార్గులాతని కారాగృహమం దుంచిరి.

యానందాబాయి యా క్రొత్తపూరుషుని యట్లు కారాగృహమందుంప నియమించి తాను దన యాలోచనలకుఁ దిరుగ మొదలుపెట్టెను. ఆమె కేమియుఁ దోచక కూర్చుండియున్న సమయమున రఘునాధరావచ్చటి కేతెంచెను.

వారు కొంతసే పేదియో యిష్టగోష్టి మాట్లాడుకొనిన తరువాత యానంద "నారాయణరావు కడు దుర్మార్గుడనియు, తమ్మును దాసదాసీజనంబులవలెతృణీకరించుననియుజెప్పి, నాతని

మనమం దాతనిపై నసూయ వొడమునట్లు చేయుచుండెను. రఘునాథరావునకు రాజ్యకాంక్ష యెక్కుడుగ గలిగియున్నప్పటికిని నారాయణరావుయం దించుక యనురాగము గలిగియుండెను. కాని రఘూజీ దత్తత విషయములో నారాయణరావు రఘునాథునకు వ్యతిరేకముగ నుంటచే నాతనికి నారాయణరావుపై గొలది కోపముకలిగి రఘూజీ పక్షమున పనిచేయుచు మూధాజీని నారాయణరావు పైకి లేచుటకు హెచ్చరించుచుండెను.

ఆనందాబాయి యీసమయమున నారాయణరావును నెట్లయినఁ గడతేర్ప నెన్నిప్రయత్నించిన నేమియుఁ లాభము లేకపోయెను. కాబట్టి తుట్టతుద కామె తన భర్త యభిప్రాయమును గనుపెట్టనెంచి "మనము రాజ్యములేక యుండుట యెంతమాత్రము బాగుగలేదు. కాబట్టి నారాయణరావు నధికారమునుండి తొలగించిన మన బాధలన్నియుఁ దొలగునని చెప్పెను. రఘునాథరా వాలోచించెదగాక" యని యావలకు వెళ్ళిపోయెను.

అపుడానందాబాయి యొంటరియై యుండ గోపీబాయి యచ్చటకేతెంచి "రాజకీయ వ్యవహారములం దనవసరముగ రఘునాథరావు కలుగఁజేసికొను చున్నాడ" ని యన వారికుభయులకు కలహము రేగెను.

గోపీ—రాజ్య మపహరింపఁ దలఁచుచున్నాడు. కాబట్టి యేనాడు మాధవరావునకుఁ జిక్కు చిక్కులఁ గల్పించి

రాజ్యమం దల్లరులు వొడమునట్లు చేసెను. శుకారాంబాపుకూడ నీభర్తపక్షమున నుంటచే నతని నిష్టప్రకారము చేయుచున్నాడు.

ఆనం—మాధవరావు నన్యాయము చేసినదేమి? పినతండ్రియని యించుకయు గౌరవముంచక తనయిచ్ఛవచ్చినట్లు నడచి నాభర్తను జెరయందునిచెను. కడుయోగ్యుఁడును వృద్ధుఁడును నగు శుకారాంబాపాలోచన లించుకయుఁ బాటింపక దుర్మార్గ మాచరించెను. బాలుఁడై రాజ్యసంగతి యించుకయు నెరుఁగని స్థితియం దున్నపుడల్ల కల్లోలముగ నున్న రాజ్యము నంతయు సరిచేసి నీకుమారునకర్పించి కన్న కుమారునికన్న నెక్కుడుగఁ జూచుకొనుచున్నఁ బినతండ్రి నట్లు చెరయందు బంధిపవచ్చునే? పెద్దదానవైన నీకైనఁ దెలియదా? నీకుమారుని మందలింపక నింకను వదరుచున్నావా?

గోపీ—ఛీ! దుర్మార్గురాలా! ఓ గోముఖవ్యాఘ్రమా! నాకుమారులను నీకడుపునఁ బెట్టికొని నీభర్తచే రాజ్యమేలింపనెంచి యెన్ని మాయోపాయములు పన్నుచుంటివి? నీవిదివరలో నాచరించిన పాపములకుఁ ఫలితమచిరకాలములోనే యనుభవించునట్లు చేసెదను."

(అనుచు నామె యావలకు వెళ్ళిపోయెను.)

ఆరవ ప్రకరణము.

"సోదరీ! విచారింపకుము. కష్టములెన్నడును కాపురముండవు."

ఉద్యానవనమం దెచ్చటచూచినను, మనంబున కానందంబు గలుగఁజేయు పుష్పజాతులన్నియు వికసించుచుండెను. బంగారు చక్రమో యనఁదోచు చందమామ యాకసమున విజృంభించుచు చెట్లయాకులను బ్రకాశింపఁ జేయుచుండెను. ఆకసమున నెచ్చటఁ గాంచినను ముత్తెములును మిగుల విలువగలిగిన రత్నసముదాయంబు నాటినట్లు నక్షత్రంబులు కానవచ్చుచుండెను. అందున్న కొలనియందుండు నీటిపై చంద్రకిరణములు ప్రసరించి వాటిని మెఱపించుచుండెను. రేరాజు రాకకు సిగ్గిడుచున్నవో యనునట్లు పద్మములు ముకుళించుచుండెను.

ఆసమయము మిగుల నిశ్శబ్దముగ నుండెను. అపుడొక యువతి ఇందూరునందున్న యుద్యానవనమునఁ దన చెలికత్తెతోఁ దిరుగాడుచుండెను. కొంతసేపా యుద్యానవనమును బరికించి వారందున్న నొక స్ఫటికపువేదికపైఁ గూర్చుండియుండిరి. చెలికత్తె వెంటనే యావేదికపైఁ బరుండి గుఱ్ఱుపెట్టి నిద్రపోయెను.

అపుడా కాంత తానొంటరియైయుండి ప్రకృతి కన్యయందమును గాంచి పరమానంద భరితురాలై యుండి కొంతసేపునకు యీక్రిందివిధముగ నాలోచింపఁ దొడగెను.

"హా! హా! పిండిపారబోసిన ట్లీప్రపంచమంతయు నిండుకొనియున్న నీవెన్నెల మహీమండలముననున్న సర్వజన సంతానంబున కెంతయో సంతోషదాయకంబుగ నున్నను నావంటి విరహిణీల జనసమూహమునకు సంతాపకారణ మగుచున్నది కదా?"

"ఓ నిశాచరుఁడా! నీవు కడు సన్మార్గునివలె కానవచ్చుచు సాధుజనాళికిఁ గష్టంబులు గలిగించుచున్నావుగదా? నీకిట్టి దుర్మార్గము పాడియే?"

"మదనుఁడా! అబలులగు స్త్రీల నిట్లు బాధించు వెన్నెలరేని కీవు చేయూతనొసగి మంచోట్ల కెగ్గొనరింపఁ జెల్లునే? ఆదుర్మార్గుఁడు కడు క్రూరుఁడై వెన్నెలలఁగాచి నీ మాతృగృహమగుపద్మములఁ బాడొనరింపలేదా? ఆకలుషుని ప్రవేశమాత్రముననే నీతొలిబాణ మగుపద్మము మంటగలియుట లేదా? నీకుశత్రుఁడై నిన్ను భస్మముఁ గావించిన నీశ్వరుని శిరమందాతఁ డెక్కి నాట్యము చేయుచుండలేదా? తలకంప మెత్తునట్లు నీనారియగు తుమ్మెదలనాతఁడు తమ్మి చెఱసాలలనుంచలేదా? అట్టి దుర్మార్గునకు నీవు చేయూత నిచ్చుట భావ్యమే?

"ఆహా! నామనోహరునిగూడు భాగ్యము నాకబ్బునా? చాలకాలముక్రిందట పూనా కేగిన నాసోదరుఁ డింకను రాకుండుటకుఁ గారణమేమి? నాప్రియవల్లభుఁడు నన్ను తిరస్కార

భావమునఁ జూచునా? ఆహా! నాకేమియు దోచకున్నది. మంత్రికుమారుఁడగు శంకర్‌శర్మ నన్నేవిధముచేనైనఁ బరిణయంబు కావించుకొన నెంచుచున్నాడు. తలిదండ్రులును ప్రభువునకు భయపడి నన్నా శంకర్‌శర్మకిచ్చి వివాహముచేయ నెంచుచున్నట్లు దోచుచున్నది. మనమందు మొదట స్థాపించుకొన్నవానిని దక్క నన్యునివరించుట పతివ్రతల ధర్మముకాదు. రాత్రి చాలప్రొద్దుపోయినది. ఇక నిచ్చట నుండరాదు. దూరమున నెవ్వియో భయంకరము లగుధ్వనులు వినవచ్చుచున్నవి. మధురిక యింకను నిద్రలేవలేదు" "మధురికా! మధురికా" యని యామెను పిలిచి "యామెకు గాఢనిద్ర వశమినట్లున్నది. కాన నేనుకూడ కొంచెమునే పిచ్చటనే విశ్రమించెదన" ని యచ్చట నున్న పేముసోఫాపైఁ బరుండి నిద్రపోయెను.

అపుడిరువురు భయంకరస్వరూపు లాప్రదేశమున దిరుగాడుచు రామ్‌జీ కుమార్తె పరుండుగదిని వెదకుచు దూరమున వెన్నెలలోఁ బరుండియున్న వ్యక్తుల నిరువురఁగాంచి వారచ్చటికేగి పరుండి యున్నవారిలో నొకర్తును రామ్‌జీ కుమార్తెనుగా భావించి, వారికార్యము సఫలమగుచున్నందులకుఁ గడు సంతసించుచు సోఫాతోపాటామెను దీసికొని పోవుచుండిరి.

గంగాబాయి కొంతసరికి నిద్రనుండి తెలివిరాఁగా దానున్నప్రవేశము తనకు నూతనమయినట్లు గ్రహించి "మధురికా"

యని కేకవేసెను. కాని ప్రత్యుత్తరములేనందున నాయువతి చిత్తరపుచూపుతోఁ జుట్టు ప్రదేశమంతయుఁజూచి యదియొక సామాన్యగృహము కాదని దలఁచి శంకర్‌శర్మ తన్ను మోసము చేసినట్లెంచి విచారమగ్నయై యుండ యచ్చటికొక పురుషుఁడువచ్చి, "కాంతా! నీవింత బేలవై విచారించుటకుఁ గతమేమి? సకలమహారాష్ట్ర ప్రభువులలో నగ్రగణ్యుఁడగు తుకాజీహోల్కారంతటివాని మంత్రినగు నన్ను పరిణయ మొనర్చుకొనుట నీకంత నీచముగనున్నదా?" యనెను. అందులకామె నిలచి యుండి తగిన యుత్తరమిచ్చుటకుఁ గొంచమాలోచించి, "మహానుభావా మీవంటివా రిట్లన్యాయమని యించుకయును దలఁపక నేకాంతకాంతల నొంటిపాటున దెచ్చి పాణిగ్రహణము గావించుకొనుట భావ్యమే? నేను తలిదండ్రుల చాటుదానను. (వారియభిప్రాయమునుబట్టి నేను నడచుకొనవలయును). నా తలిదండ్రులకు మిమ్ము నల్లునిగాఁ బడయుటకు కడు సంతసించుచుండ, మీరు నన్నిట్లొంటిపాటున గ్రహింపవచ్చునా?

శంకర్‌శర్మ—అంబుజాననా! నీవాక్యముల కేను కడు సంతసించితిని. కాని నీకు నాపై యనురాగము లేనట్లు తెలియవచ్చుటచే నేనిట్లు గావించితిని. కాని వేరొండుకాద" నుచు, ఆమెను యింటిమార్గమున బంపివేసెను.

ఉద్యానవనమందు స్ఫటికపువేదికపై నిదురించుచున్న మధురిక కొంతసేపైన తరువాత లేచి గంగాబాయిని గానక నచ్చటనిలిచి తనకేమి కీడుమూడునోయని శంకించియు తన నెచ్చెలి తానొంటరియై పీష్వాను బడయుటకు పూనాకు బోయెనని యూహించియు నామె వియోగమునకుఁ గుందుచు నుద్యానవనమును విడిచి పోవుచుండెను.

గంగాబాయి తన సంధిగ్ధవచనప్రయోగముచే మహా[illegible]తునిబోలు యాశంకరశర్మ వారినుండి చెప్పించుకొని తన యుద్యానవనమున కేగి యచ్చట మధురికను గానక గృహమున కేగిన దన ప్రయత్నములన్నియు భగ్నమగునని తలంచి వెంటనే బయలుదేరి యనార్యమైనను మారు మార్గమున బూనానగరమును బట్టిపోవుచుండెను.

పాపము! ఆయువతి వడిగా నడువలేక కార్యాసక్తిచే నెట్లో నడచుచుండెను. ఆమార్గమంతయుఁ గఠినశిలామయమై యుంటచే మధ్యమధ్య నా రాళ్ళు యామె పాదములకుఁ దాకి యామె మందగమనమును ద్విగుణముఁ గావించుచుండెను.

ఇట్లుండ గంగాబాయి కష్టములనెల్ల నంతము నొందించుటకో యన బాలసూర్యుఁడు గానుపించి చిమ్మచీకటులఁ దరిమివేసెను.

ఆ పగటిసమయమున సమీపముననున్న గ్రామమున కేగ సంశయించి యొక కొండలోయయందు డాగియుండి

తత్సామీప్యముననున్న రసాల వృక్షముల ఫలములను గొన్నిటిని భుజించి యా నాడంతయు నామె యొంటరియై యాగుహయందే కాలము గడపెను. అంత పక్షులు తమ కులాయములఁ జేరువేళ, పశువుల కాపరులు పశుసముదాయంబుల నిండ్లకు మరలించు సమయమున నాచెలియ యాగ్రామమును బ్రవేశించి యచ్చట జరుగుచున్న యుత్సవము కొంతవఱకుఁ దిలకించి తక్కినవారితోఁ దానుగూడ యచ్చటనున్న దేవాలయముఁ బ్రవేశించి యొక బాలఋషి నందుగాంచెను. ఏమికారణముననో బాలఋషి గంగాబాయినిగాంచి కొంచెము తత్తరపడి తిరిగి మనము ధైర్యముచేసికొని యుండెను. గంగాబాయి యా ఋషికుమారునిగాంచి సాష్టాంగప్రణామంబు లాచరించెను.

ఒకరితరువాత నొకరు గెంటుకొనుచు బాలఋషియొద్ద కేగి హస్తపరీక్ష గావించుకొనుచుండిరి. ఆతఁ డందరికి సంతోషదాయకములగు ప్రశ్నలను జెప్పుచు వారినానంద పఱచుచుండెను. రాత్రి కొంతప్రొద్దుపోయిన తరువాత పెక్కుమంది జనులు వెళ్ళిపోయిరి. తరువాత గంగాబాయి ఋషినిగాంచి, "మహాత్మా! నీవు ప్రత్యక్షభగవానునివలె నున్నావు. మావంటి దిక్కుమాలిన వారినెల్ల నుద్ధరింపఁ గలవాడవ" ని కన్నీరుఁ దెచ్చుకొనెను. అందులకాతఁడు చిత్రపటమునకును యీామెకు నించుకయు తారతమ్యములేదు. ఈమెయే నారాయణరావు వలచిన కాంతయైయుండనోపు. ఇపుడు గదా? నేను ధన్యుఁడ

నైతని. నేనుపడిన శ్రమలకన్నిటికిని ముక్తిసంఘటనమైనందులకుఁ గడుసంతసించుచున్నవాఁడన"ని తనలోఁ దానాలోచించి, "సోదరీ విచారింపకుము. కష్టము లెన్నడును గాపురముండవు. నీముఖచర్యనుబట్టి నీచరిత్రయంతయు మాకు గోచరమగుచున్నది. నీకుకొద్దికాలములోనే శుభము చేకూరును నీవొక రాకుమారునిపై మనము నిలిపియున్నావు. ఆతఁడు పూనాప్రాంతమందున్నాఁడు. ఆతఁడు నీకు దక్కునో దక్కఁడోయని వగచుచున్నావు. నీ వావిషయమున నించుకయును విచారింపకుము. నీవు నాసోదరివిగాని వేరొండుకాదు. నేనుకూడ నీవెంట పూనాకు వచ్చి నిన్నాతనికిఁ బరిణయమొనర్చెదన" నెను. అందులకామె, "అయ్యా! నాయందు నీకు వొడమిన యకారణానురాగమునకుఁ గడుసంతసించితిని. నా సోదరుఁడొకఁడు నాచే నియమింపబడినవాఁడై పూనాదేశమున కేగెను. ఆతనిచరిత్ర యించుకయును దెలియవచ్చుటలేదు. ఆతఁడిప్పుడెచ్చట నున్నాఁడో దయయుంచి చెప్పుము.

"అమ్మా! ఆసంగతి నేనిప్పుడు చెప్పుటకు వీలులేదు. ఆతఁడు పూనారాజ్యమున సుఖుఁడై యుండవచ్చును."

కొంత సేపటికి దేవాలయములోని వారందఱును నావలకు వెళ్ళిపోయిరి. ఆఋషి సోదరీభావమున గంగాబాయిని జూచుచుండుటచే యామెమాత్ర మావలకు వెళ్ళలేదు.

"అమ్మా! మనమిచ్చట నిక నుండరాదు. నేను పూనానగరమునుగూర్చి వెళ్లుచున్నాను. నీ వీస్త్రీవేషమున నుండుట మంచిదికాదు. ఈఋషిదుస్తులను ధరించి నావెంట రమ్ము."

అని యుభయులును దేవాలయము విడచి పూనానగరమునుగూర్చి పోవుచుండిరి.

ఏడవ ప్రకరణము.

తే॥ గీ॥ వగతుమన్న నెవ్వారికి వగవజనదు
చిత్తమున నేమిటికి సంతసింపరాదు
కానగతము నందును ననాగతమునందు
వగవరార్యులు సంతోషవంతులగుచు॥ మహా. అర.
[శ్రీ. ఆ.

ఇందూరు నగరమున రామ్‌జీ ప్రాతఃకాలముననే తన కుమార్తె నిద్రనుండి లేవకపోవుటకుఁ గొంచెమాలోచించి యామె పరుండియుండు గదియొద్ద కేగి "గంగా" యని ముద్దులొలుకునట్లు పిలిచెను. కానియేమియుఁ బ్రత్యుత్తరము లేనందున రామ్‌జీ గదితలుపు తెఱచి మంచముమీద గంగాబాయిని గానక యామె యుద్యానవనములోని కేగెనని తలఁచి యచ్చటి కేగి యాప్రదేశమంతయు వెదకినను, లాభము లేకపోయెను.

రామ్‌జీయు యతనిభార్యయు తమ కుమార్తెనుగానక విలపింపసాగిరి. అంత నూరువారందఱు మూఁగిరి. గృహమంతయు నల్లకల్లోలముగ నుండెను. ఆ భార్యాభర్త లిరువురును గంగాబాయిని తమప్రాణముకన్న నెక్కుడుగఁ దలఁచుకొను వారగుటచే యామెకై విలపించి మూర్ఛపోయిరి.

ఆ పురవాసు లందఱును జుట్టుపక్కలనున్న నూతులు, గోతులు, కొండలు మొదలగునవి వెదకిరి. కాని యేమియు లాభము లేకపోయెను. ఆమె నిద్రయందున్నపుడు చోరులెవ రయిననామె నపహరించిరని పురవాసులు తలఁచుచుండిరి.

కొంతసరికి రామ్‌జీయు యాతనిభార్యయు మూర్ఛదేరిరి. కాని వారుమొదళ్లు నరుకఁబడిన దరువులవలె పడియుండిరి.

ఈసంగతియంతయు మంత్రియగు శంకర్ శర్మకుఁ దెలిసి యాతఁడు రామ్‌జీయింటికి వచ్చెను. రామ్‌జీ శంకర్ శర్మనుజూచుచు గోలుగోలున నేడ్చుచు "నాకిట్టి దుస్థితి కలుగునని యించుకయుఁ దలంపకపోతిని. మహారాష్ట్ర ప్రభువులలో నగ్రగణ్యుఁడగు పెహాల్కారుమంత్రియు, నాప్రాణమిత్రుని బుత్రుఁడవగు నీకామె నిచ్చి పరిణయ మొనర్చి నాభారము దీర్చుకొనఁ దలఁచితిని. ఆహా! నే నెట్టి మందభాగ్యుఁడను. నీతో బంధుత్వము కలుగునని తలఁచి కడుసంతసించుచుండ నాకెట్టి యిక్కట్లు సంభవించినవి. అయ్యో! నాకుమార్తె యేమాయెనో! ఆమె

కేమి పాటువచ్చినదో! యేదుర్మార్గు లామె నేమిచేసిరోగదా? ఇక నాకు దిక్కేమి? ఇట్టి కష్టము ప్రాప్తించినను నాప్రాణము నన్నుబాయుటలేదు. అని చాలా విచారించెను.

అందులకు శంకర్ శర్మ " రామ్‌జీ! మీరు పెద్దలు, మీకు తెలియని యంశములులేవు. బాలుఁడనగు నేను మీకు శాంతోపదేశము చేయఁ గలవాఁడనుగాను. ప్రపంచమునం దెట్టి మనుజుఁడును సౌఖ్యమందు మనము నెలకొల్పి యుండును. కాని కష్టములందు ధైర్యమవలంభింపఁజాలఁడు. కాని మనము కష్టసుఖముల రెంటిని దైవకృతంబని దెలిసికొని ధైర్యమవలంభించుట యుత్తమము. దేశదేశములకుఁ జారులఁ బంపి, తమ కుమార్తె వృత్తాంతము నరయునట్లు చేసెదను. మీరు విచారింపవలదు" అనిచెప్పి వెళ్ళిపోయెను.

శంకర్ శర్మ వెంటనే గాంగాబాయిని వెదకుటకు సేవకులను నలుదిక్కులకును బంపెను. ఆనాడు శంకర్ శర్మ కేమియు మనస్థిమితములేక పిచ్చివానివలె నుండెను. కంటికి నిద్రలేదు. జింహ్వ కాహారమునం దనిష్టము పొడమెను. ఆపగలంతయు నాతఁడు దుఃఖసముద్రమున మునిగియుండి మధ్యమధ్యం బైకిఁ దేలుచు కన్నుదెఱచి గంగాబాయి వర్తమాన మేధైన దెలిసినదా యని నెమ్మదిగ దగ్గరనున్న సేవకుని యడుగుచుండెను. సరియైన సమాధానము లేకపోవుటచేఁ దిరిగి యాతఁడు కండ్లు మూసికొని బండుకొని యుండెను.

ఆనాఁటిరాత్రి యాతనికేమియుఁ దోఁచక యుద్యానవనమున గూర్చుండి విరహాంబోధి నిమగ్నుఁడై తనలో తానిట్లు తలపోయుచుండెను.

ఔరా! నాముద్దులగుమ్మ యేమాయెనోకదా? ఆనాఁడు సాయంకాలమున గాంచిన యా సుందరాకారము మరల యీ జన్మమున నాకుఁగానుపించునా? అయ్యో! అందనిమ్రానిపండ్లకే నెట్టియాస వహించితిని? ఆమె యాకారమును గాంచినపుడు యట్టికాంత సకల మహీమండల పరిపాలనార్హులగు దేవతా సార్వభౌములకు భార్యగానుండఁదగినది కాని నావంటి తుచ్ఛమానవులకు భార్యగాతగదని యనుకొంటిని. నిన్నటి రేయి యామెను నేను నాగృహంబునకుఁ దెప్పించినపు డామె పలికిన ప్రేమపూరితములగు మాటలన్నియు నామనంబున మెలఁగుచున్నవి. నేనేమి చేయుదును! ఏమిచేయుటకును మనము నిశ్చలత్వమును బొందకున్నయది. దుర్మార్గు లెవరైన యామెకు హానిఁ గలిగించి యుండరుకదా?

నారాయణరావు పీష్వా కామెయం దెక్కుడనురాగమున్నట్లు తెలియవచ్చుచున్నది. ఆతఁడామె నే మాయోపాయముచేతనైన తనయొద్దకుఁ దీసికొనిపోయి యుండఁడుగదా? ఏవిధముచేనైన యామె వృత్తాంతమును గ్రహింపవలయును. కాకున్న నాప్రాణము నిల్చునట్లులేదు. తుకాజీకూడ నాకీ విషయమునఁ గావలసిన సాహాయ్యముఁ జేయకపోఁడు.

గంగాబాయి తలిదండ్రులు యామె సౌందర్యమును యామె బుద్ధినైపుణ్యమునుగూర్చి చెప్పుకొని విలపించుచుండిరి. సంబంధబాంధవ్య మేమియులేనివారలే గంగాబాయి కొఱకట్లు విచారించుచున్నపు డతిగారాబమున పదునాలుగు వత్సరములు పెంచిన తలిదండ్రుల దుఃఖమున కేమిచెప్పనగు—

ఇందూరు నగరమున నట్టి కలవరము లుద్భవించి రామ్‌జీ సంసారమంతయు దుఃఖాంబోధి నోలలాడుచుండ పూనానగరమున నారాత్రి నొక కారాగృహమున నిరువది వత్సరములఁ బ్రాయముగల పురుషుఁడొకఁడందుఁ గూర్చుండియుండి స్వీయచరిత్రనుగూర్చి యాలోచించుకొనుచుండెను.

"అయ్యో! సకలవైరివీరకురంగ మృగేంద్రాయమాన పరాక్రమ విరాజితుండగు రామ్‌జీకుమారుఁడనై యొక్కయాడుదాని శిక్షకులోనై యీచెరసాలయందిట్టి యిడుములఁ బడుచుంటినిదా! నాచెలియలు నాకై యెట్లు విలపించుచుండెనో! నేను గృహమువదలి యొక మాసమైనది. పది దినములలో వచ్చెదనని చెప్పి యిల్లు వెలువడితిని. నెలయైనను గృహము చేరకుండుటఁ జూచి యామె భయపడి ఘోరమేదైన నాచరింపదుగదా! నాతలిదండ్రులు నాకై యెట్లు వగచుచున్నారో! నన్ను రక్షించుటకైనను నాకు సంభవించిన యాపత్తు వారికెరుక లేదుగదా? సోదరీ! సోదరీ! నీవిషయమై తలఁచుకొనిన నా

మనమందుదుర్భరవిచార మొదవుచున్నది. చెరయందున్న నేనేమి చేయగలను. ఎంత విచారించినను యేమియు లాభములేదు. ధైర్యమవలంభించుటయే ధీరలక్షణము.

నానిజ వృత్తాంతమునుగూర్చి నేను చెప్పుట కెంతప్రయత్నించినను యాక్రూరురాలెవ్వరోకాని నామాటలించుకయు నాలింపక నాకీశిక్ష విధించినది. ఆమెయే నారాయణరావు పినతల్లియగు యానందాబాయియై యుండనోపు. ఆ దుర్మార్గురాలే నారాయణరావు ప్రాణములు దీయించుటకుఁ దగిన ప్రయత్నములఁ జేయుచున్నట్లు తెలియవచ్చుచున్నది."

"ఆమెభర్తయగు రఘునాధరావు నారాయణరావును రాజ్యభ్రష్ఠత గావింప బ్రయత్నించుచున్నాడు. నేను నారాయణరావున కేవిధమున సాహాయ్యము చేయగలను?

"కావలి వారందరును గుఱ్ఱువట్టి నిద్రపోవుచున్నారు. వారు సామాన్యముగ లేచునట్లులేదు తూర్పువైపున నున్న గవాక్షము మిగుల బలహీనముగ నున్నది. నాబలముచే దానిని యూడదీయగలనని తోచుచున్నది." అని యాతఁడు దానినూపిచూచి తన ప్రయత్నము సఫలమగునని తలఁచుచుండ కావలివాఁడొకఁడు లేచి యాతనియొద్దకేగి "ఏమిటీ? ఆలోచిస్తోన్నావు. నీవ్యవహారం చూస్తే పారిపోవడానికి ప్రయత్నం చేస్తూన్నట్టుంది. జాగ్రత. ఆనందాబాయి ఆజ్ఞ యేమనుకున్నావు? నీవుపారిపోదామని చూస్తూన్నావు-- జాగ్రత--

పురుషుఁడు—అయ్యా! నీవు మిగుల యోగ్యునివలెనున్నావు. నన్నువదలిన నేను నాదేశమునకేగి నీకు బహుమతులఁ బంపెదను. కావున దయయుంచి పుణ్యముఁగట్టుకొమ్ము.

కావలివాఁడు—నాకు దయ ఉంటేమాత్రం ఏమిలాభం. నేను నీకేమి ఉపకారం చేయగలను?

పురుషుఁడు—నీకు నాపై దయయుండినఁ జాలును. విశేషములేమియుఁ జెప్పవుగదా?

కావలివాఁడు—విశేషము లేవియులేవు. రఘునాధరావుగారికి నారాయణరావుగారికి యుద్ధము అవుతుందట. ఆనందాబాయమ్మ దుర్మార్గపది. తలుచుకొన్నంత అవాలంటుంది. నారాయణరావుగారిని జంపించి రాజ్యమంతా ఆనందాబాయమ్మ లాక్కోవలనని చూస్తుంది. రేపు యుద్ధము మొదలు పెడతారట. నాకు నిద్రవస్తోంది. పడుకుంటా. నీకు ఎక్కడ అవుతే? సుఖంగా పడుకోరాదూ? ఊరికే బెంగపెట్టుకొని యేడవడం యెందుకు. (అని కావలివాఁడు నిద్రపోయెను).

అపుడా బాలుఁడు తూర్పువైపుననున్న గవాక్షము యొద్దకేగి "ఇదియే సమయము. అందరును గాఢముగా నిద్రించుచున్నారు. వీరిపుడు నిద్రలేచునట్లులేదు. ఇచ్చట నేనుండి యెంతపరితపించి మొరపెట్టుకున్నను యాలకించువా రెవరు?

కావున నే నీకారాగృహమునుండి యనార్యమైనను నేవిధముచే నైన దప్పించుకొని పోయెదను." అని గవాక్షమును నెమ్మదిగా నూడదీసి యాసందునుండి యావలకు నురికి తన మార్గమున బోయెను.

ఎనిమిదవ ప్రకరణము.

" ఈతని ముఖవర్చసు చిత్రపటమున గాంచిన కాంత
యాకృతిని బోలియున్నది."

రాజబంధువులకు విధియింపఁబడిన కోటకుఁ గొలది దూరమున నొక దివ్యభవనము కలదు. అది మొదటి కోట యంత పెద్దది గాకపోయినను సౌందర్యమునందును శిల్ప నైపుణ్యమునందును దానికి తక్కువకాదు. గోడలన్నియు పాలగచ్చు చేయఁబడి కడునిర్మలముగ నుండి నిలువుటద్దములవలె నుండెను.

ఆభవనమున నారాయణరావు కూర్చుండియుండి రాజకీయ వ్యవహారములను ముచ్చటించుచుండెను. నానాఫడ్నవీసు, రామశాస్త్రి, హరిపంతుఫడ్కే, మొదలగు వారంద ఈతని ముఖ్యులు. శకారాంబాపు రఘునాథరావు నందెక్కు డభిమానము కలిగి వర్తించుచుండెను.

నారాయణరావు బాలుఁడయ్యును గడుయోగ్యుఁడగుటచేఁ దనపినతండ్రి, పినతల్లులయం దెక్కు డభిమానము గలిగియుండెను. కాన వారియం దెట్టి నేరములున్నను వాటినాతఁడు గణించెడివాఁడు కాడు.

ఒకనాడాతఁడు తన పినతండ్రి మిత్రగణంబులతోఁ గూర్చుండియుండ నొక పురుషుఁడచ్చటికి వచ్చి యొక జాబాతని కిచ్చెను. ఆ జాబాతఁడు విప్పి చదువుకొనెను.

" సకలసామంత భూకాంతమకుట మణిగణప్రభారంజిత పాదపద్మములగు పీష్వానారాయణరావు ప్రభువర్యుల దివ్యసముఖమునకు.

నా చరిత్ర యత్యద్భుతము. సావధానచిత్తులై గ్రహింపుడు. నే నిందూరు కాపురస్తుడను. తుకాజీ హోల్కారు ముఖ్యసేనానియగు రామ్జీ నాతండ్రి. నేను తమ దర్శనార్థమై యిచ్చటికివచ్చి చాలకాలమైనను తమ దర్శనము చేయఁజాలక పోతిని. గృహమువదలిన దాది నాకన్నియు చిక్కులే కలుగుచున్నవి. మార్గమున వర్షపవనములకుఁ గడు డస్సి యెట్లో యీనగర ప్రాంతమునకు జేరుసరికి, యచ్చట మిమ్ములఁ జంపుటకు నానందచే నియమింపఁబడినవారు నన్నడ్డగించి నాయొద్దనున్న కరండకమును హరించిరి. ఆకరండమందు నాచెలియలు చిత్రపట మమరుపఁబడియున్నది. అది తమ సన్నిధానంబునకుఁ

దేచాలకపోతిని. అయినను దైవకృపవలన నాకరండకము తమకుఁ జేరినదని విని పరమానందభరితుఁడనైతిని. ఆనాఁడు కష్ట విచారముతో నీనగరము ప్రవేశించి తమ దర్శనము చేయ నెంచితిని. కాని యానందాబాయి నన్ను కారాగార నివాసునిగాఁ జేయుటచేఁ దమ దర్శనము చేయఁజాలకపోతిని. రఘునాథరావానందాబాయిచేఁ బ్రేరేపింపబడి మిమ్ములఁ జంపనెంచుచున్నట్లు తెలియవచ్చుచున్నది. కావున జాగరూకతతో నుండుఁడు. నాచెలియలను బరిణయ మొనర్చుకొనుటకుఁ దగినప్రయత్నంబులఁ గావింపుఁడు.

ఇట్లు,
కృష్ణాజీ.

జాబు చదువునపుడు నారాయణరావు ముఖమందనేక మార్పులు కానఁబడెను. తనచెలి వృత్తాంతము దెలిసినందుకు సంతసించుచు ఆనందరఘునాథరావులు తనకుఁ జేయనెత్నించుచున్న యకృతికి మిగుల కంపితుఁడాయెను. నిరపరాధి యగు కృష్ణాజీని గారాగృహమందుంచిన యానందబాయిపైఁ నాతని క్రోధమెక్కుడుగ నుండెను.

"ఈతని ముఖవర్చసు చిత్రపటమునగాంచిన కాంత యాకృతిని బోలియున్నది. మొదట యీతనిఁజూచి గ్రహింపజాలకపోతిని." యని తనలోఁ దాను దలపోసి యాతని దీసికొని

తన రహస్యగృహము ప్రవేశించి యాతని హస్తమునుబట్టుకొని "మిత్రమా! నీవు నామూలమున నెట్టి పాట్లకు లోనైతివి, నీయుపకారము నేనెన్నఁడును మరువఁజాలను. నాప్రాణమిత్రుని నొక్కనిని మీప్రదేశమునకు బుత్తెంచితిని. ఆతఁ డీసరికి తిరిగి వచ్చుచుండును. నీవిచ్చట సుఖమైయున్న వర్తమానము మీ తలిదండ్రులకుఁ దెలియఁజేసెను. నీవించుకయు భయపడ నవసరములేదు నాయొద్దనే యుండుము. దుర్మార్గులగు రఘునాథరావునకును యానందాబాయికిని దగినశిక్ష విధించెదను" అని యీవలకువచ్చి తనమంత్రిజనంబులతో రఘునాథరావు దుర్నయములఁగూర్చి ముచ్చటించి యాతని కారాగార నివాసుని జేయుట కాలోచించుచుండెను.

ఆసమయమున నెవ్వఁడో యొక సేవకుఁ డచ్చటికేతెంచి "అయ్యా! శత్రురాజులు మనరాజ్యముపై దాడివెడలనై యున్నారు" అని చెప్పెను.

అందులకు నారాయణరావు సంగరంగసత్కీర్తియం దత్యంతాభిలాషగలవాఁడై శత్రురాజులపై దండువెడలఁ దలచి దక్షిణ హిందూస్థానమందున్న సేనలనన్నిటిని సమ్మేళనగావించి మహారాష్ట్రప్రముఖులగు హరిఫంతుఫాడ్కె. నానాపడ్నవీసు, త్రియంబకురావుబాపు మొదలగువారిని నాయకులుగ నియమించెను.

నాయకులు తమ సేనలను బంక్తులలోనుంచి తగిన యుద్ధపద్ధతులను జెప్పుచుండిరి. సేనయంతయు పూనాకు మైలుదూరమున నున్న గుడారములందు విడిసియుండెను. అపుడు కర్ణాటక నవాబు తుకాజీ హోల్కారుచేఁ బ్రోత్సాహింపఁబడినవాఁడై పూనానగరముపై దండెత్తి వచ్చెను.

నాయకులశ్వములపైనుండి సేనలను హెచ్చరించుచుండిరి. సేనలును నాయకుల యాజ్ఞలం దెక్కుడు శ్రద్ధవహించి యుండిరి. ఆనాఁడు నారాయణరావునకు జయసూచన గలుగుచున్నదో యనునట్లాతని సేనలు దాల్చిన తామ్రకవచములపై నెదురైయున్న ప్రాతఃకాలసూర్యకిరణములుబడి తళతళ మెఱయుచుండెను. ఆసమయమున నుభయసేనలును నచ్చటఁ గలిసెను. కర్ణాటకనవాబతి ఘోరముగఁ బోరుచుండెను. ఆధాటకు సేనానాయకు లాగజాలక వెనుకమొగము బట్టిరి. అపుడు తన కపజయము వచ్చుచున్నదని భయపడి తనప్రాణములం దించుకయు నాశింపక యభిమన్యుఁడు మొగ్గరము ప్రవేశించినపగిది యానారాయణరావు శత్రుసేనయం దురికి "సేనానులారా! భయపడకుఁడు. నేనుయుద్ధభూమి నున్నంతవఱకు మీకేమియు భయములేదు. కావున జాగరూకతతో శిబిరములను గాపాడుచుండుఁడ" నెను.

కృష్ణాజీకి నారాయణరావునం దుద్భవించిన యనురాగముచే నాతని నెల్లపుడును వెన్నంటియుండెను.

కొంతసరికి యుద్ధ మతిఘోరమాయెను. శత్రుసేనలు నారాయణరావు పన్నిన వ్యూహముల విడగొట్టుచుండిరి. నారాయణరావు శత్రుసేన మధ్యఁబడెను. తప్పించుకొనుట మిగుల కష్టసాధ్యముగ నుండెను. అపుడు శంకర్ శర్మ తుకాజీ హోల్కారుతో నచ్చట ప్రత్యక్షమై నారాయణరావు నెదుర్కొని తన ఖడ్గముచే నాతని గాయపఱచెను. ఆగాయ మతి తీవ్రముగ నుంటచే నారాయణరావు మూర్ఛబోయెను. శత్రుసేనల మధ్యను మూర్ఛితుఁడై యున్న నాతని గాపాడుటకు కృష్ణాజీ సకలప్రయత్నముల గావించుచుండెను.

ఆసమయమునఁ జూపరుల కందఱకును నాశ్చర్యము గలుగునట్లొక వింతకార్యము జరిగెను.

నారాయణరావా దుస్థితియందున్నపు డెవరో యిరువురు యోధాగ్రేసరులా యుద్ధరంగమున మెఱుపు మెఱసినట్లు కానుపించి నారాయణరావును తుదముట్టింప నెంచుచున్న శంకర్ శర్మ తుకాజీల నెదుర్కొనిరి. తుకాజీ శంకర్ శర్మలు క్రొత్తయోధులఁ దీవ్రమునకోర్వఁజాలక యుద్ధమునుండి పారిపోయిరి.

కృష్ణాజీ యాక్రొత్తవీరులు నారాయణరావున కొనర్చిన సాయమునకు సంతసించుచుండ నావలిభాగమున సేనలో నల్లకల్లోలములు కలుగుచుండెను. కాన కృష్ణాజీ యాతట్టున కేగెను.

నారాయణరావు తన్ను గాపాడిన యోధాగ్రేసరులం గాంచి యందు నొక్కని నుద్దేశించి, "మిత్రమా! నిన్నెన్ని దినములకుం జూడగలిగితిని. ఆమహాపురుషుఁడెవఁడ" ని క్రొత్త పూరుషునితో, "మహానుభావా! నీవెవరవో సాక్షాత్కరించిన భగవానునివలె నున్నావు. నన్నిట్టి యాపత్తునుండి తొలగించిన మీకు నేనేమి ప్రత్యుపకార మొనర్పగలను" అనెను.

"ఆర్యా! నేనిందు చేసినదేమి? ఇట్టిదానికే మీరు సతోషింపవలయునా? మీరు కడుయోగ్యునివలె నున్నారు. మీమైత్రి మాకు కడుశ్రేయస్కరము. మనస్నేహము వెల్లడియగునటుల మన యంగుళీయములను మార్చఁగోరుచున్నాను. కాబట్టి మీరు నాయంగుళీయమును ధరించి నాకు మీయంగుళీయము నిండ" ని క్రొత్తవీరుఁడు కోరెను.

అందులకు నారాయణరావు, "మిత్రమా! మీకు నా యందు వొడమిన యనురాగమునకుఁ గడుసంతసించితిని. ప్రాణదాతలయిన మీకంటె నాకెక్కుడెవరు? మీచెలిమియే నాకు ముఖ్యము. అట్టిచో నంగుళీయమార్పులకేమి?" అని తన చేతనున్న యంగుళీయమా క్రొత్తవీరునకిచ్చి యాతనిది తాను గ్రహించెను.

నారాయణరావానూతన వీరుని దనతోనుండమని ఎంతబ్రతిమాలినను నుండుటకు వీలులేదని వెళ్ళిపోయెను.

తుకాజీ పారిపోవుటచే గర్ణాటక నవాబుకూడ యుద్ధభూమినుండి పారిపోయెను. వారిసేనలన్నియు నల్లకల్లోల మగుటచే వారు శరణను సూచించు జండాను జూప యుద్ధమాగిపోయెను.

మొదటివీరుఁడును క్రొత్తవీరుని వెంబడించి వెళ్ళి యాతనిని తన గృహమునకు దీసికొనిపోయి యచ్చటయుంచెను.

నారాయణరావు తన గృహమున కేగుచు, "ఏమికారణమోకాని నాకాక్రొత్తవీరుని యందెక్కుడనురాగము వొడముచున్నది. ఎంత బ్రతిమాలినను, యాతఁడిచ్చట నుండలేదు." అని తలపోయుచు తన హస్తమున నున్నయుంగరమును దీసి చూచుకొనుచుండెను. అంత యాతనికి నాయుంగరమునఁ జిన్న ఛాయపటమొకటి గానుపించెను.

"ఈ గుళికమున నీ చిత్రాకార ముండుటకుఁ గారణమేమి? ఇది నాకాంత యాకారమును బోలియున్నదే! ఈ యుంగరము యా వీరాగ్రేసరున కెట్లువచ్చెను? ఆతఁడామెను వివాహమాడి యుండడుగదా? అట్టిచో నే నాకాంతపై నాస వదలుకొనవలసినదేనా?" అని యాలోచించుచుండ చాఘాజీ యాతనియొద్ద కేగెను. నారాయణరావాతనిగాంచి, "మిత్రమా! నీదయవలన నేబ్రతికితిని. ఆవీరుఁడెవఁడు. నీవు వెళ్ళినకార్య మేమాయెను." అనెను.

"ఆతఁడు నాస్నేహితుఁడు. ఇందూరు పురవాసి. నీమై త్రిగోరి యాతఁడిచ్చటి కేతెంచెను. నీయాజ్ఞ చొప్పున ఇందూరు నగరప్రాంతమున కేగి తగు ప్రయత్నంబులఁ గావించితిని. కొలది దినములలో నీకాయువతి లభ్యముకాఁగలదు." అని చెప్పి యాతఁడు వెళ్ళిపోయెను.

నారాయణరావు తనమిత్రుఁడు చెప్పుచున్న మాటల కర్థమును గ్రహింపఁజాలకపోయెను. ఆతని మనమందు గొప్ప యనుమాన ముద్భవించి వేదించుచుండెను.

—◆ తొమ్మిదవ ప్రకరణము. ◆—

"నాయాశలన్నియు నడుగంటినపుడు నేను యుద్ధమున గెల్చిన మాత్ర మేమి ప్రయోజనము."

నారాయణరావు సాయంకాలమున నింటికేగి వ్యాకుల చిత్తుఁడై యుండెను. అపుడు కృష్ణాజీ యచ్చటికేగి నారాయణరావునుగాంచి, "మిత్రమా! మీరిట్లు విచారమనస్కులై యుండుటకుఁ గారణమేమి? యుద్ధమందు జయము మనదే కదా!" అనెను.

నారా—నాయాశలన్నియు నడుగంటినపుడు నేను యుద్ధమున గెల్చినమాత్ర మేమి ప్రయోజనము.

కృష్ణాజీ—మీరిట్లనుచున్నారేమి? మీకిట్టి విరక్తిభావము గలుగుటకు గతంబెద్ది?

నారా—నేను నాప్రేమాంకుర మేయువతిపై నాటితినో యట్టి కాంత ఇతరులఁ జేబట్ట నేను బ్రతికిననేమి? చచ్చిననేమి? నేను బ్రతికియున్నను చచ్చినవానితో సమానము—

కృష్ణాజీ—ఏమి. ఇట్లనుచున్నారు. నాసోదరి వివాహిత యైనదా? ఎట్టి విపరీతపుమాటలు విననాయెను. మొదట వరించినవానిని వదలి తానన్యునివరించుట కామెయంత కలుషమతియా? నాకేమియుఁ దోపకున్నది. ఆమె వివాహితయైనట్లు మీకెట్లు తెలియును?

నారా—నాకు స్నేహితునివలన వృత్తాంతమంతయుఁ దెలిసినది.

కృష్ణాజీ—(తనలో) ఏమి? ఇదినిక్కువమే? నిక్కువమేయైన యామెనింక బ్రతుకనీయరాదు. (అని గంగాబాయి నుద్దేశించి) దుర్మార్గురాలా! ఎంతపని గావించితివి. వరించినవానిని దక్క నన్యులను వివాహమాడుట పతివ్రతల ధర్మమే? నీవు కడుయోగ్యురాల వనుకొంటిని గాని యిట్టి తుచ్ఛురాలవని తలంపకపోతిని. ఛీ! స్త్రీల నమ్మదగునే? స్త్రీలు ఛంచల స్వభావులు. ఎట్టి దుర్మార్గమునకైన వెనుదీయరు. ఓపాపీ! నీవునాకు చెలియలవని చెప్పుకొనుటకు సిగ్గగుచున్నది. కాన మావంశము

నకుఁ గళంకము తేనున్న నిన్ను వధించి దానిని నిష్క-
ళంకము జేసికొనెదను. బాల్యమునుండియు నిన్నెరింగి
యు నీస్వభావము గ్రహింపఁజాలక మోసపోతిని. ఇట్టి
దుర్మార్గురాలవని దెలిసికొనఁజాలక నీకొరకనేక యి
క్కట్లకులోనైతిని. ఇట్టి దుశ్చరితవని తెలియవచ్చిన
నేనిదివఱకే నిన్ను గడతేర్చియుందును.

నారా—కృష్ణాజీ! నీవు చెప్పినసంగతులన్నియు నమ్మి నీసోదరి
నాయందు వలపు గలిగియున్నట్లు తలఁచితిని. కాని
యిట్లగునని గ్రహింపఁజాలక పోతిని. ఇంకను యామె
వివాహిత కాలేదని నీవభిప్రాయ పడుచున్నట్లున్నావు.
చూడుము. ఆమె వివాహిత కాకపోయిన యామె
యుంగర మాయోధున కెట్లువచ్చినది.

కృష్ణా—ఆమెయుంగర మెవరియొద్దనున్నది?

నారా—యుద్ధమున నాప్రాణము గాపాడిన వీరునియొద్ద—
ఆతఁడు నాయందుఁ దనకుఁ గల స్నేహభావముచే నా
యంగుళీయ మాతఁడు గ్రహించి యాతనిది నాకొసం
గెను. ఇదిగో చూడుము.

అని యుంగరమును కృష్ణాజీ, కాతఁడు చూపించెను. కృ
ష్ణాజీ యాయుంగరమునుజూచి యది యాతని సోదరిదిగ గ్రహిం
చెను. ఆతని ముఖము కందగడ్డవలె యెఱ్ఱబారెను. నోటమా

టలేదు. కోపముతోఁగూడిన దుఃఖబాష్పములాతని యశ్రువు
లందు గానుపించెను. కొంతసేపాతఁ డేమియు మాటాడజాలక
యూరకుండెను.

నారా—మిత్రమా నీవువగచిన కార్యమేమి? నేను మందభా
గ్యుఁడను. కాబట్టియే యామె నాకు దక్కనదికాదు.

కృష్ణా—(చెలియలనుద్దేశించి) ఓసీ తులువా! నిన్ను బ్రదుక
నిచ్చిన నీవు ప్రపంచమునకు దుర్నీతినిబోధించుచున్నావు
కాన నిన్నిక బ్రదుకనీయఁ గూడదు.

అపుడు చాఫాజి యచ్చటికివచ్చి నారాయణరావును
గాంచి "మిత్రమా! ఇంకను నీకు విచారము పోవలేదా? నీ
విట్లు విచారించుటకు గతమేమి? నీవుకోరినయువతి నీకు దక్క-
చున్నపు డీవు యానందమున నుండక నిట్లు వికలమతివై యుం
డుటేల?

నారా—చాఫాజీ! నీవింత నిర్దయుఁడవై నన్నుఁ జులకనచేయు
న్యాయమే? దైవోపహతుఁడనగు నేను నీకంత లాఘ
వముగా గానవచ్చుచుంటినా? చాఫాజీ! నీవు చెప్పు
నదియంతయు నా కాశ్చర్యముఁ గలుగజేయుచున్నది.
నీవెంటవచ్చి నన్నుఁగాపాడిన యావీరుఁడు నాపైఁ దన
యనురాగమును వెల్లడిజేయుచు నాకు తన యుంగర
మిచ్చెను. ఆయుంగరమున నేను గామించిన కాంత

యొక్క ఛాయబింబ మమరుపఁబడియున్నది. ఆమె యాతని బరిణయమాడకున్న ఆమె యుంగర మాతని కెట్లు వచ్చెను.

చాఫా—నారాయణా! నీవావిషయమున నేమియు ననుమాన పడవలదు. ఆవృత్తాంతమంతయు నేను వెల్లడిచేసెదను.

నారా—దానికేమిగాని నాప్రాణరక్షణము గావించిన యా మహామహుని దర్శనము నాకు లేదు. ఆతనిని నేనొసగు యాతిథ్యమును గ్రహింపుమని యెంత బలవంత పఱచినను యాతఁ డాగలేదు. నా కాతని జూడవలె ననియున్నది.

చాఫా—నే నీసంగతి యాతనికి దెలియపఱచి తీసికొని వచ్చెదను. (అని చాఫాజీ యింటికేగెను)

ఆనాఁడు రాత్రి జామైనది. అపుడొక పురుషుఁ డొకయువతిని దీసికొని నారాయణరావు సౌధముపైపున కేగుచుండెను.

నారాయణరావు తానొంటరియైయుండి తనలోతానేదియో నాలోచించుకొనుచుండెను.

అపుడాపురుషుఁ డచ్చటికేగి, మిత్రమా! నీప్రాణరక్షకుఁడగు నాయోధాగ్రేసరుఁడు సభా మంటపముచెంతనున్న గదియందుఁ గూర్చుండి నీరాకకై యెదురుజూచుచున్నాఁడు. కాన వెళ్ళిమాట్లాడుమ" ని చెప్పెను.

నారాయణరావు వెంటనే యచ్చటికేగి యాగదియందు ప్రవేశించెను. ఏమిచెప్పనగును—నారాయణరావాగదిని ప్రవేశింప మినుమిల్లు మెఱసినట్లాయెను. ద్వారముప్రక్క బసిడిని దిక్కరించు మేనుగల యొక కాంత నిలువఁబడియుండెను.

నారాయణరావు కపటయోధాగ్రేసరుని వృత్తాంతమంతయును గ్రహించి పరమానంద భరితుఁడాయెను.

నారాయణరావామె చెంతజేరి "కాంతా! నేనెంత ధన్యుఁడను? నీవన్యుని వివాహమాడితివని పరితపించితిని. దైవకృపవలన నట్లుగాక నిన్ను బరిణయమాడు భాగ్యము నాకిపుడు గలుగుచున్నది." అనెను.

అపుడాకాంత సిగ్గుచేఁ దలవంచుకొని ముసిముసి నగవులకు లోనైయుండెను. ఆప్రేమాస్పదుల సంతోషము వర్ణింప నలవికాదు.

అంత కృష్ణాజీ యచ్చటకేగి తన సోదరియు నారాయణరావుయు నొంటరులై యుండుట గాంచి యాశ్చర్యపడి యావలకుఁ దొలఁగెను. నారాయణరావాతనిగాంచి, "బావా! రమ్ము." అని పిలిచెను. కృష్ణాజీ లోపలికేగ గంగాబాయి యాతనిగాంచి, "అన్నా! నిన్నెన్నిదినములకుఁ జూడనాయెను" అని బోరున నేడ్చెను. కృష్ణాజీ యామె నోదార్చి తల్లిదండ్రుల క్షేమ మరయుచుండెను. నారాయణరావు గంగాబాయిపై

నేరారోపణము జేసినందులకు మిగుల విచారించుచు కృష్ణాజీని జూడఁజాలకుండెను. కృష్ణాజీ గంగాబాయిని దూషించినందులకుఁ గడువగచుచుండెను.

చాఫాజీ యప్పుడచ్చటికివచ్చి, "మిత్రమా! రేపు ఉదయముననే వివాహముహూర్తము— నేనిదివరకే వర్తమానమంపియుంటచే గంగాబాయి తలిదండ్రులును తదితర బంధువర్గమును విచ్చేసియున్నారు. కాబట్టి తగుప్రయత్నంబులఁ గావించుచున్నాడను." అనెను.

అందులకు గంగాబాయి నారాయణరావులు పరమానంద భరితులైరి.

పూనా నగరమంతయుఁ బందెళ్ళు వేయబడియుండెను. పురమంతయు నలంకరింపఁబడెను. ప్రజలందఱు నానందాంబోధిని నోలలాడుచుండిరి. కాని ఆనందాబాయికి మాత్రము పట్టరాని యీర్ష్యయామెను వేదించుచుండెను.

ఎచ్చటచూచినను మంగళధ్వనులు, వింతపనులు మొదలగుసంతోషదాయకంబు లగువాటితో నగరమంతయు మ్రోగుచుండెను.

బ్రాహ్మణులు తగు సమయము సంప్రాప్తమైనందులకు గడు సంతసించుచు గొప్పబహుమతులను బడయుటకు బ్రయత్నించుచుండిరి. తమ సామర్థ్యంబుల వెల్లడివఱచుకొనుటకు బ్రాహ్మణోత్తములు సభ ముందటిభాగమునకు జరుగుచుండిరి.

అంత శుభముహూర్తము సమీపించుటచే వధూవరులిరువురును సభయందమరుపబడియున్న కళ్యాణమంటపముపై గూర్చుండి యుండిరి. అంత నాశుభముహూర్తమున వివాహము జరిగెను.

ఆనందాబాయి యాదినమున మనస్స్థిమితము లేక యుండెను. "మాధవరావు రోగపీడితుఁడై యుంటచే యాతనివలన భయములేదనిదలచియీతని జంపించుట కెన్నిప్రయత్నంబులుగావించుచున్నను కొనసాగకున్నవి. నా డాతుకాజీ మూఫాజీలాతని గాంచి భీరులై పారిపోయిరి. నా యదృష్టవశమున మాధవరావు మృతినొందెను. ఈతఁడొక్కఁడున్నాఁడు. ఈతని నెట్లయిన గడతేర్పదలచుచుండ నాప్రయత్నములు కొనసాగుచున్నట్లు లేవు. "గోరుచుట్టుపై రోకటిపోట"న్నట్లతని వివాహమహోత్సవము నాకు వేయిమడుంగు లెక్కుడు దుఃఖమును గలిగించుచున్నది. అయినను భయపడ నవసరములేదు. ఏమాయోపాయముచేనైన నాతని తుదముట్టించుటకుఁ దగిన బ్రయత్నములఁ గావించెదను. నాభర్త దత్తస్వీకారమునకుఁ బ్రయత్నించుచుండుటవలన నారాయణరావునిపై యాగ్రహముబూని యాతని స్వేచ్ఛాహీనునిగాఁ జేయు నెంచుచున్నట్లు తెలియవచ్చుచున్నది. కావున కర్తవ్య మూహింపవలెను" అని తనలోఁ దానిట్లాలోచింపఁ దొడంగెను.

—♦ పదియవ ప్రకరణము. ♦—

"అమ్మా! నీవు నన్నింకను గుర్తింపలేదా? నేను నీమధురికను గానా?

పూనానగరమం దొక పూలబజారు గలదు. అందు వివిధజాతులగు పుష్పములు క్రయమునకు దొరకును. ప్రతిసాయంకాలమందును గంపలతోఁ బుష్పములచ్చటికిఁ దేబడి యందమరుపఁబడి యుండును. పురవాసులందఱు నచ్చటికేగి యాపుష్పములను గొనుచుందురు. స్త్రీ పురుషాదుల కావటిక యానందదాయకముగ నుండును.

ఒక యువతి యొక దుకాణమందుఁ గూర్చుండియుండి పుష్పములను విక్రయించుచు, తనయొద్దకు వచ్చినవారినందరిని పరిశీలించుచు వారిచరిత్ర లారయుచుండును.

ఇట్లుండ నొకనాఁ డొకస్త్రీ యాపుష్పవాటికయందుఁ దిరుగుచు తన డాణ్కై కుసుమంబులఁ జూచుచుండెను. అంత నాదుకాణమందున్న యాకాంత స్త్రీనిగాంచి, "ఏమమ్మా! ఇటురండు. మీకు గావలసిన పుష్పముల నే నిచ్చుచుండెదను. నాయొద్ద కొనుడు" అనెను.

2-వ స్త్రీ—నీయొద్దనే కొనెదను. మారాణీగారికి మంచి పుష్పములు కావలెను.

1-వ స్త్రీ—మీ రాణీ యెవరు?

2-వ స్త్రీ—ఎరుగవా? మొన్ననే మా ప్రభువగు నారాయణరావుగారికి వివాహము జరిగినది. పూనానగరమంతయు నుత్సవములతో మ్రోగినది. ఆసంగతి నీకు తెలియదా?

1-వ స్త్రీ—ఆయనను వివాహమాడిన బాలిక యెవరు?

2-వ స్త్రీ—ఇందూరుపురవాసి యగుగంగాబాయి.

1-వ స్త్రీ—అట్లనా? గంగాబా యిచ్చటి కేలవచ్చినది?

2-వ స్త్రీ—ఆసంగతి నాకుఁ దెలియదు. చేమంతిపువ్వులు ఖరీదెంత?

1-వ స్త్రీ—నీయిచ్చవచ్చిన ఖరీ దీయవచ్చును. తీసికొనుము. (అని చేమంతిపూలదండ నిచ్చెను.

ఆరాజ్ఞచెలి, యాపూలదండయొక్క సౌందర్యమును జూచి కడు సంతసించి, క్రయమునిచ్చి వెళ్ళిపోయెను. ఆమె వెళ్ళినతరువాత యాఫణిఃకాంత తనలో తానేదియో నాలోచించుచు, "రేపు చేసెదగాక" యని యనుకొనెను.

గంగాబాయి యాదండను జూచి కడుసంతసించి, "ఇట్టి నేర్పు నాచెలియగు మధురికకుదక్క నితరులకుండునా? ఈదండనుజూడ్డ నాచెలిని జూచినట్లున్నది. నాచెలి యెచ్చటికేగనో గదా?" అని తలచుచుండెను.

మరునాఁ డాస్త్రీ యెప్పటియట్లు మకాణముల నన్నిటిని దాటి పూర్వపరిచితమైన యాయంగడియొద్దకు వచ్చెను.

1-వ స్త్రీ—విశేషము లేవియుఁ జెప్పవు కదా!

2-వ స్త్రీ—మాచెలి నిన్నటి పుష్పమాలికనుజూచి కడు సంతసించినది. ఆమెకు చేమంతిపూలయం దెక్కుడు ఇష్టము.

1-వ స్త్రీ—మీచెలి కీదినమున నీదండనిమ్ము. ఆమె దీనిని ధరించి యెక్కుడు సంతోషమున నీకును నాకునుగూడ బహుమతులిచ్చును. అని యొకదండ నామె కిచ్చెను.

ఆమె దానినిజూచి తన నెచ్చెలి తనకుతెప్పక బహుమతి నొసంగునని దలచుచు నింటి కేగెను.

గంగాబాయి యాదండ సౌందర్యమునుగాంచి సంతసించి తననెచ్చెలికి బహుమానమిచ్చి యామాలిక నామె ధరించెను. మరునాడుదయమున నామె యాదండను దలనుండిపైకి దీసి చూచుచుండగా దానిలో నేదియో మెరసినట్లాయెను. అంతనామె దానిని బరీక్షించిచూచి యొక లేఖగాగ్రహించి యావలకుదీసి దానిని జదివి చూచుకొనెను.

"ఆహా! ఏమి కడు ఆశ్చర్యముగన్నది? ఈజాబు నామిత్రులెవ్వరో వ్రాసినట్లు గానవచ్చుచున్నది. క్రింద చేవ్రాలు లేదు. తాను నాతో నొంటరిబాటున మాట్లాడ దలచినట్లు దోచుచున్నది. వెంటనే ప్రత్యుత్తరము వ్రాయుమని యున్నది.

నాకేమియుఁదోచుటలేదు. ఆసఖి యెవ్వతెయైన నాయొద్దకు రాక నన్నొంటరిగఁ గలుసుకొమ్మనుటకు గారణమేమై యుండనోపు. అయినను యీరాత్రి యుద్యానవనమున నన్నుగలిసికొనుమని ప్రత్యుత్తరమిచ్చెదను.

" నాసఖియగు మధురిక వృత్తాంతమించుకయుఁ దెలియవచ్చుటలేదు. ఈజాబు ఆమె వ్రాసియుండదుగదా? వ్రాతకూడ కొంచె మామె వ్రాతను బోలియున్నది. ఆమె యిచ్చటికేల రావలయు? "

అని గంగాబాయి యాలోచించుచుండ తన సేవకురాలచ్చటి కేతెంచెను. ఆమెనుగాంచినంతనే యాయువతి "దాసీ! ఈదండను నిన్నటి పూలస్త్రీకి యిచ్చి యిదేవిధముగా నింకొకదండ నీదినమున తయారుచేయుమనిచెప్పి యీదండ నిమ్మని తనయొద్దనున్న మాల నామెకిచ్చెను. దాని నామె తీసికొని వెంటనే బజారునకు వెళ్ళెను.

ఆనాటి సాయంకాలమున నాయువతి యప్పటియట్లు దండలను గుచ్చి యమ్మకమునకుఁ బుష్పజాతులన్నిటిని నమర్చుకుని యుండెను. అంత గంగాబాయి సేవకురాలచ్చటకేగి దుకాణముచెంత నిలువఁబడి యుండెను.

"ఏమమ్మా? మారాణీగారు మీరు నిన్నయిచ్చిన దండఁజూచి చాలా సంతోషించారు. రోజూ ఒక దండ యివ్వ

మన్నారు. దాని ఖరీదు యిస్తా మన్నారు.

“ఖరీదు కేమి? అటువంటివారి కాతా కావలసినది కానీ-”

“నిన్నటి దండ రాత్రి ఉపయోగించినారు. ఈ దండ తిరిగి పంపించినారు. ఇదేవిధముగా ఇంకొకటి తయారుచేసి యీయమన్నారు” అని దండను యిచ్చెను.

అంత నావర్తకస్త్రీ దానినిదీసికొని లోపలికేగి దానిని వీడదీయ నందుండి నొక కాగితము క్రిందపడెను. దానిని యామె దీసి చదువుకొనెను.

“ నెచ్చెలీ!

జాబునుబట్టి నిన్ను నామిత్రురా లగుమధురికగఁ దల చుచున్నాను. కాని నీవిట్లు నన్నొంటరిగఁ గలిసికొనగోరుట చూడ కడు నాశ్చర్యముగనున్నది. నేనురాత్రి పదిగంటలవర కుద్యానవనమున నుండెద. కావున నీవచ్చుటకురమ్ము.

ఇట్లు,
గంగాబాయి.

ఆయువతి యాజాబును జదువుకొని పరమానంద భరితురాలాయెను. వేరొకదండ నిచ్చి యాస్త్రీ గంగాబాయి చెలికత్తెను బంపివేసెను.

ఆనాఁడు రాత్రి యెనిమిది తొమ్మిది గంటలవేళ నొక బాలకు డతియాతురతతోఁ గాలము బుచ్చుచుండెను. ఆతనికి

మనస్థిమిత మించుకయు లేదు. ఇటునటు దిరుగుచు నారాయణరావు సౌధముయొద్దనున్న యుద్యానవనమును జేరెను. ఆతని నెవఁడో యింకొకఁడుకూడ వెంటనంటి యుండెను.

ఆనాఁడొక యువతి నారాయణరావు సౌధము వెనుకనున్న యుద్యానవనమున దిరుగాడుచు జాబువ్రాసినది మధురికయనియు నా నాఁడామె ముఖదర్శనము లభించుననియు సంతోషించుచు ద్వారముచెంత కేగి తలుపుదీసెను.

తలుపుతీసి నంత నామెకు గుమ్మముయొద్ద నొక యావనుఁడు గానుపించెను. వెంటనే యాతఁడామెపై కురుక నెత్నించుచుండ, ఓరీ! దుర్మార్గుడా! నీదుశ్చరితమును మానవా? నీకింకను బుద్ధిరాలేదా? పరదారలఁ గోరుట భావ్యమా? అని యామె యేడ్వ వీధిలో దూరమునుండి యొకధ్వని వినవచ్చెను. అంతవారు నెవ్వెరబాటునఁ జూచుచుండఁ నొక డచ్చటికి బరుగుపరుగున వచ్చి “ఎవడవురా నీవు? సాధులకు హాని జేయఁ దలచుచున్నావు—” అని భీకరముగ ననెను.

అంత వారిరువురును భయపడి పారిపోయిరి. అప్పుడు గంగాబాయి యాక్రొత్తపూరుషునిగాంచి, “అయ్యా! నీ వెవరవు! నీమాట సవ్వడి నాకు బూర్వ పరిచితమైనట్లు తోచుచున్న” దనెను.

అందుల కాపురుషుఁడు "అమ్మా! నీవు నన్నింకను గుర్తింపలేదా? నేను నీ మధురికనుగానా?" యని తన పురుషవేషమును దీసివేసెను.

గంగాబాయి కపుడు కలిగిన యానందమునకు మేర లేదు. వారానాటిరాత్రి యంతయు నొకరినొకరు విడినప్పటి నుండియు జరిగిన తమ సంగతులనన్నిటిని జెప్పుకొనుచుండిరి. నారాయణరావు గంగాబాయి చెలికత్తెను గాంచి మిగుల నానందపడెను. "ఆలివంటివా రాత్మబంధువుల" న్నమాట రిత్తవోవునా?

గంగాబాయి మాధ్వ్యము నకును దా నొంటరియై యుద్యానవనమున దిరుగాడుటనుగూర్చి నారాయణరావామెను దూషించెను. ఆవిధముగా వారు కొంతవరకుఁ గాలముబుచ్చి నిదురబోయిరి.

ఆ తెలవారుజామున వారికిఁ గొంచెము నిద్రపట్టెను. అంత గంగాబాయి యులికిపడిలేచి, ఓరీ! మహాపాతకులారా! నానాధుని ముట్టడించుట కింతమంది యేలరావలయు. మీరొంటిపాటున మాసౌధము ప్రవేశించి యాతని జంపనుంకించుటకు గతంబేమి?" అని గద్గదస్వరముతో నేడ్చెను.

అంత నారాయణరావు లేచి యామెను బట్టుకొనెను. మధురిక గంగాబాయి చెంతజేరియుండి స్వప్నము వచ్చినదని

యామెకలతను బోగొట్టుచుండెను. గంగాబాయి "అది స్వప్నమువలెలేదు. ప్రత్యక్షముగ నంతయు జరిగినట్లే యున్నది. తుల్యాజీపవారు సుమేర్సింగు మొదలగు వారందఱును మీపైబడి మిమ్ముల వధించిరి. ఆదారుణకృత్యమును హెచ్చరించుచు ఆనందాబాయికూడ నచ్చటనేయున్నది."

"అయ్యో! ఇక నాకు దిక్కేమి? నానాధునకేమి యాపత్తురానున్నదో కాని నాకు తరుచు యిట్టి దుస్స్వప్నములే గలుగుచున్నవి" అని యేడ్చుచుండ గోపీబాయి చెంతజేరి యామె నోదార్చుచు "నానంద యేమికుట్ర పన్నుచున్నదో నాకు మనము దాదోళముగనున్నది. అబ్బాయి! నారాయణా! నీవు జాగ్రత్తగానుండుము. పంచప్రాణములు నీపై మోపియున్నాను. నాముప్పెట్లు గడచునో తెలియకున్నద"ని పరిపరివిధముల నాలోచనఁజేయుచుండ నారాయణరావామెకు ధైర్యము జెప్పుచుండెను.

—♦ పదకొండవ ప్రకరణము. ♦—

శ్లో॥ యస్మిన్ జీవతి జీవన్తి బహవస్సతు జీవతు ।
బకోపి కిన్న కురుతే చాంచ్వాస్వోదర పూరణం॥

(చాటుదార్వ)

రఘునాథరావు భార్యయగు ఆనందాబాయి నారాయణరావు తల్లియగు గోపీబాయిలును ఉభయపక్షముల మంత్రివర్గములు నెక్కుడుగ వైరము బూనియుండిరి. ఆనందాబాయి చేయనెంచుచున్న కుట్రలన్నియును దెలియవచ్చుటచే సద్గుణుఁడగు నారాయణరావుకూడ రఘునాథరావు పక్షముపై వైరము బూనియుండెను. హరిపంతుఫడ్కే, నానాఫడ్నవీసు, రామశాస్త్రి, సదాసివరావు మొదలగువారు తప్ప తక్కినవారందఱును రఘునాథరావు పక్షమున నుండిరి.

రఘునాథరా వొకనాఁ డొంటరియైయుండి తనలోఁ దా నిట్లాలోచింపఁ దొడఁగెను.

“నాకేమిచేయుటకును దోచకున్నయది. ఎంతప్రయత్నించినను గోపీయానందులకు సఖ్యము గుదురునట్లులేదు. నేనిప్పుడేమిచేయుటకును దోచకున్నది. రాత్రింబవళ్ళు యానందనాతో వారిపై నేదియో యొకటి చెప్పుచునే యుండును—”

అంత ఆనందాబాయి యచ్చటికివెళ్ళి తన నాథుని గాంచి, “నాథా! మీరేదియో నాలోచించుచున్నట్లు గానవచ్చుచున్నారు” అనెను.

రఘు—ఆలోచ నేమియులేదు. నీవు చెప్పిన సంగతినిగూర్చి యోచించుచుంటిని.

ఆనం—నాథా! నారాయణరావు జేయుచున్న కుట్రలను మీరించుకయు గ్రహింపఁజాలకున్నారు. అన్నకుమారుఁడగుటచే నాతనియందు మీ కనురాగముండుట సహజమే. కాని ఆతఁడుకూడ తమయం దట్టిభావమును గలిగియుండ నక్కరలేదా? మాధవరావు చేసిన దుష్కృత్యములనెల్ల నొకసారి యోచించుకొండు.

రఘు—మాధవరావు నాయందుఁ గుట్రలు చేయుచుండెడివాడే కాని నారాయణరావట్టివాడు కాడు. కాబట్టి మనమాతని బుత్రభావమున జూచుకొనుట మంచిది.

ఆనం—నారాయణరావు లోపలి స్వయంపాకము. ఆతని సంగతి మీకింకను బూర్తిగా తెలియలేదు. ఇంతేకాక నారాయణరావు పీష్వాపదవిని బడయుట నాకెంత మాత్రము నిష్టములేదు. అది మనసంతతికిఁ జెందునట్లు మీరే యాపదవిని బడయుటకుఁ బ్రయత్నించిన బాగుగ నుండును.

రఘు—ఏమిచేయమని నీ యభిప్రాయము.

ఆనం—నా యభిప్రాయ మేమున్నది? ఎట్లయిన నారాయణ

రావు మన యుద్యమమున కడ్డముకాకుండునటుల చేయ నర్పవలయును.

రఘు—ప్రభువు నారాయణరావుగదా? అట్టిచో నాతని దప్పించుట న్యాయమా? కాన నాహృదయమన్యాయమునకు మార్గ మీయకున్నది. గౌరవ ప్రతిపత్తిగలిగి నారాయణరావునందనురాగము గలిగియుండిన బాగుగ నుండునని నాయభిప్రాయము.

ఆనం—నేను మీకువ్యవహారములఁ బోధింపఁగలదాననుగాను. అయిన నేవిధముచేనైన రాజ్యమును సంపాదించుకొనుట మంచిది. తొల్లి ధృతరాష్ట్రుఁడు ధర్మరాజాదులను రాజ్యమునుండి తొలగింపలేదా? ముంజుఁడు భోజునకు గావించిన కృత్యము మీకు దెలియదా? కాబట్టి కాలయాపనగాకుండ కార్యము నెరవేర్పుడు.

రఘు—నారాయణరావును వధింపమనియా నీయభిప్రాయము. దుర్మార్గురాలా? ఎంతపాపమున కొడిగట్టితివి—నీకు కలుషమున గలిగెడి భీతి యించుకయు లేదా? ఉదరపోషణార్థమై నేనట్టి పాప మొనగూర్పజాల. భూరుహముపైనున్న కాకము తన సంరక్షణము గావించుకొనుట లేదా? అట్టిచో నే నేలయిట్టి దుష్కృత్య మొనర్పవలెను.

ఆనం—మీయిచ్చవచ్చినట్లు కానిండు. నామాటయందు మీకెన్నడును గౌరవములేదు— నేను బ్రతికియుండినను చచ్చినదాననే— గోపీబాయి తన యిచ్చవచ్చినట్లు నన్ను దూషించుచుండును. నాదుస్థితి దాసదాసీ జనంబులకైన రాజాలదు. సార్వభౌముఁడువుగ నుండదగు నీయట్టివానికి భార్యనై యిట్టినీచస్థితియం దుండుటకంటె నేనుచచ్చిన ధన్యురాలను. నీవును నీయన్నకుమారుడును నీయన్నభార్యయు హాయిగా నుండుడు.

"ఓగోపీ! నీయిచ్చవచ్చినట్లుండుము. నీపంతము నెగ్గినది. నేను ప్రాణత్యాగము చేసెదను. నాభర్త కిఁకదుర్మార్గుఁడై నాకెదురాడుచుండ నేనేమిచేయగలను?"

"నీకు రాజ్యమక్కఱలేదా? అన్నభార్య తన పుత్రునిచే రాజ్యమేలించుచుండ నీవు గాజులుతొడిగించుకొని యాడుదాని వలె మెలగుచుందువా? అట్లనే యుండవచ్చును"

అని పెద్ద కేకలువేయుచు నావలకు వెళ్ళిపోయెను. రఘునాథరా వెంతచెప్పుచున్నను నాతని పెడచెవి పెట్టెను.

అంత రఘునాథరా వొంటరియైయుండి "ఏమి? మా మహారాష్ట్రవంశమున కపకీర్తి రానున్నది కాబోలు; కాకున్న నామెకిట్టి దుర్మార్గపు తలంపులలవడవు. నాకేమిచేయుటకుఁ దోచకున్నది. ఈమె యేమిచేయునో? ఈమె కసురోషపూరి

తురాలు. ఎట్లయిన నామెను శాంతిపఱుపవలెను." అని తలపోయుచుండెను.

ఆనాటి సాయంకాలమున నొక వృద్ధుఁడు పూనానగరమునన్న నొక యుద్యానవనమున దిరుగుచు తనలోఁ దానిట్లనుకొనుచుండెను.

"ఔరా! కాలమహిమ. పీష్వా మాధవరావు నాయం దెక్కుడనురాగముగలిగి రాజకీయ వ్యవహారములన్నియు నాతోనాలోచించుచుండెడివాఁడు. ఒక్కత్రుటికాలమైననారాయణరావు నానాఫడ్నవీసును బాసియుండఁడు. ఆతఁడాతనిమాటను శిరసావహించి వృద్ధమంత్రి నగునన్నించుకయు బాటింపఁడు. నానాపడ్నవీసు నారాయణరావులను త్రియంబక్జీ తక్క తక్కిన మంత్రులెవరును లెక్కసేయరు. రాజకీయ వ్యవహారములన్నియు నానాహస్తగతమైయుండ నేను మంత్రిపదవియందున్న మాత్రమేమి లాభము. దీనికంతయు మూలకారణము, నారాయణరావుతల్లి యగుగోపీబాయియేకదా! ఆదుర్మార్గురాలి యాలోచనవలననే యిట్టి కలతలు గలుగుచున్నవి. ఆనందాబాయి గోపీబాయి నారాయణరావులందుఁ గక్షవహించి యున్నది. ఏమగునో—"

అతఁడిట్లు తలపోయుచుండ యిరువురు పురుషు లచ్చటికేతెంచుచుండ, నాతఁడు వారినిగాంచి నానాఫర్నవీసు, నారాయణరావు లిటకు వచ్చుచున్నారు. కాన నేనిచ్చటనేయుండి వారిసంభాషణల నాకర్ణించెదను" అనెను.

నారా—నానా! నాపినతండ్రి యగురఘునాధరావు దత్తతచేసికొనవలసినం తవసర మేమివచ్చినది. ఆతనిని నేను తండ్రికన్న నెక్కుడుగ నెంచుచుండ నాతఁ డిట్లు చేయవచ్చునే? కావుననే యాతని కారాగార నివాసునిగఁ జేసితిని.

నానా—నీవు బాలుఁడవు. ఆరఘునాధుని కుట్రలనీవు గ్రహింపజాలకున్నావు. ఆనందచేఁ బ్రోత్సాహింపఁబడి యాతఁడు నిన్ను రాజ్యమునుండి తొలగించి రాజ్యమునంతయు దత్తకుమారునికీయ బ్రయత్నించుచున్నాడు. సుకారాం బాపు ఆనందాబాయితోఁ గలసి రహస్యముగ కుట్రలు బన్నుచున్నాఁడు.

సుకా—(తనలో) ఓరీ! దుర్మార్గా! ఎట్టి కుట్రలు పన్నుచున్నావు? కానిమ్ము. నీపాపము నిన్నే కట్టికుడుపఁగలదు: నీ హితోపదేశంబులమూలముననే రాజ్యమున కపకీర్తి రాగలదు. నారాయణరావును బుత్రవాత్సల్యంబున జూచుచున్న రఘునాధుని గారాగారనివాసునిగఁ జేయుమని నీవు నారాయణరావున కుపదేశముచేయలేదా? నీయాలోచన మూలముననే మహారాష్ట్ర రాజ్యమున

కిట్టి విప్లవము రానున్నది. నేనిక వీరిసంభాషణలాలించి భరించుట కష్టముగనున్నది." (అని యాతఁడావలకు వెళ్ళిపోయెను.

నానాఫర్నవీసు, నారాయణరావులు ఆనందాబాయి దౌర్జన్య పాలోచనలను గ్రహించుటకుఁ దగుప్రయత్నంబుల జేయనాలోచించుచు నావలకు వెళ్ళిపోయిరి.

పంద్రెండవ ప్రకరణము.

"ఓసీ! తల్లివైన నీకైన దెలియదా?"

ఒక మందిరమున నొక యువతి గూర్చుండి తనలో తానేదియో నాలోచించుచు, "ఏమీ! నాజన్మ మెంతపాపిష్టి జన్మమో కాని నే నెట్టి ప్రయత్నంబులు జేయుచున్న నొకటి యును గొనసాగుటలేదు. నేనేమి జేయుదును. లక్షలు వచ్చిన నేమి; కోట్లువచ్చిననేమి? దుర్మార్గుఁ డగునారాయణరావు ముందువెనుక లారయక నానాథుని చెరయందుంచెను. అందు చే నాక్రోధానల మెక్కుడు తీవ్రము వహించుచున్నది."

"ఓరీ! దుర్మార్గా! పినతండ్రియని యించుకయును దలంపక యెట్టి దుష్కృత్యమాచరించితివి. పరవచన ప్రభోధి

తుండవై నీ విట్టి యకృత్య మొనగూర్పవచ్చునా? నీవుదండిం చుటకుఁ బూజ్యుఁడగుపినతండ్రియే కావలసివచ్చెనా? కానిమ్ము. నిన్ను కండకండలుగ ఖండింపఁజేసి పక్షిజాలంబులకుఁ బార వేయునపు డెవ రడ్డమునిల్చెదరో జూచెదగాక!

"ఓసీ! తల్లివైన నీకైన తెలియదా? కుమారుని నంత మాత్రము మందలింపఁజాలక నీవుకూడ నాతనితో నేకీభవించి దుర్వృత్తులను గఱపుచుంటివా?"

"నే నిపు డేమిచేయుటకును దోచకున్నయది. సుకా రాంబాపుతో నే నీసంగతినిగూర్చి యాలోచింపగా నారాయ ణరావును బంధించుట కాతఁడు సమ్మతించెను. కాని వధించుట కాతఁ డించుకయు నిష్టపడలేదు. బంధించుటకైనను, రఘునా ధరావువ్రాలుతోఁ గూడిన జాబుండవలయునని చెప్పియున్నాఁడు. రఘునాధరావుకూడ బంధించుట కంగీకరించెనుకాని, వధించుట కంగీకరింపలేదు. ఆజ్ఞాపత్రమున రఘునాధరా వేమిరచించెనో చూచెదను."

అని యాపత్రమునుదీసి చదివెను.

"ఏమీ! నే నీతని కెంతబోధించిన నీతఁడు నారాయణ రావు వధ కాజ్ఞ వ్రాయలేదు. ఆతని బట్టుకొనవలసిన దను యర్ధము సూచించునట్లిందు "దూరావే" అని వ్రాయబడి యున్నది. దీనిని నా చమత్కృతిచే చంపుమను యర్ధమువచ్చు నట్లు సవరణజేసెదగాక!"

అని యాకుపిత తన కంటికాటుకచే "దూరావే" యను మాటను "మరావే" క్రింద దిద్దుబాటుచేసి తన కార్యసఫలము గావించు సేవకునికై ప్రయత్నించి చండశాసనుండును, పీష్వాలను జాలకాలమునుండి గొల్చునట్టివాడును నగుసుమేర్సింగునకు వర్తమాన మంపెను.

వెంటనే యాతడామెయొద్ద కేతెంచి నమస్కరింప నామె యాతని దీవించి యుచితాసనమున గూర్చుండ నియమించెను.

అచ్చటి కేతెంచిన యోధుని నవయువకు లతిబలిష్ఠపు లై యుండి యెట్టి శత్రుసేననైన నవలీలగ గెంటివేయుటకు దగియుండెను. ఆతని ముఖవర్చస్సు, పెద్దమీసములు, గడ్డమును జూడ నాతఁడొకసీకు దేశస్థుఁడని తెలియవచ్చుచుండెను. ఆతని దుస్తులును, ఆకారమును ఆతని వృత్తివ్యవహారములను బూర్తిగా వెల్లడిఁ జేయుచుండెను.

ఆనం—నీకు గలరాజభక్తి కేను కడుసంతసించితిని. ప్రభుభక్తి యందు నీకు తుల్యుడు వేఱొకండు లేడు.

సుమే—అమ్మా! మీరు నన్నురప్పించుటకుఁ గతమేమి? నావలన గావలసిన కార్యమేదియో నియమించిన నీసేవకుఁడు చేయనున్నాడు కాన నియమింపుము.

ఆనం—యోధాగ్రేసరా! యోచించి వచనమిమ్ము.

సుమే—అమ్మా! మీకుసందియమేల? నేను మీయాజ్ఞ కెన్నడైన నెదురాడితినా? మీ రెట్టి దుర్భరకార్యమున నన్ను నియోగించినను తప్పక చేయువాడ. కాన నీవించుకయు సందియ మొందక నుగ్గడింపుము.

ఆనం—నాకును పీష్వానారాయణరావు తల్లి యగుగోపీబాయికి బద్ధవైరంబని నీకు తెలియునుకదా?

ఈమాటలు వినినంతనే సుమేర్సింగునకు మనమం దేదియో సంశయముగలిగెను.

సుమే—తెలియును—అయిన—

ఆనం—అయిననేమి? అనియా నీయభిప్రాయము— పీష్వా జననియని గర్వించి నన్ననేకవిధంబుల నీచస్థితిని జూడ నీయట్టి సేనానులుండియు నిట్లుపేక్ష సేయఁ జెల్లునే? మాతృవచన ప్రభోదితుండై నారాయణరావు నానాథుని గారాగారబద్ధునిగ జేసినసంగతి నీ వెఱింగినదే కదా? అట్టిచో దుర్మార్గుఁడైన ప్రభువుండనేని యాతని దుద ముట్టించి సన్మార్గవర్తనుని బ్రభువునిగఁ జేయవచ్చునన నార్యోక్తి నీ వెఱుంగవా?

సుమే—ఏమి? నారాయణరావు దుర్మార్గుఁడా? ఆతనియం దెట్టి దుశ్చరితమును వినియుండలేదు. బాలుఁడయ్యును రాజ్యపరిపాలనాపద్ధతియందు జాగరూకుఁడై ప్రవర్తిం

పుచుండును. ఆతఁడు దుర్మార్గమును సన్మార్గముచేతను, క్రోధమును శాంతముచేతను, అసత్యమును సత్యముచేతను జయించినట్టి మహానుభావుఁడు, అపకారముచేసిన వానినిగూడ నుపకారముచే నీతి గఱపును. ప్రజలను సంరక్షించుటయందు మిగుల శ్రద్ధవహించియుండును. పరధన, పరదారాసక్తుఁడుగాక నెల్లపుడును భగవద్భక్తితోఁ గాలము గడుపుచుండును. అట్టి మహనీయుని దుర్మార్గుఁడని వాక్రుచ్చుట భావ్యముకాదు. కొందరు మంత్రు లాతనియందుఁ గక్షవహించియుండుటచేత వారెవ్వరైన నాతని పాలన మంచిదికాదని చెప్పుకొనిన బల్కుల నీవు వినియుందువు. కాని యాతఁ డట్టి కుటిలుఁడుగాఁడు. కాన నీచిత్తంబునం దిదివరకు కుమార పీష్వానుగూర్చి జనించిన దురభిప్రాయము సదభిప్రాయముగ మార్చుకొమ్మని ప్రార్థించుచున్నాను.

ఆనం—ఆతుచ్ఛుఁడు నీకు సన్మార్గుఁడుగఁ గానుపించుచున్నాడా? పినతండ్రియని యించుకయు గౌరవముంచక యాతని దత్తస్వీకారమున కసూయజెంది యాతని చెరసాలయందుంచెను. వృద్ధుఁడగు శుకారాంబాపు మంత్రియాలోచన లాతని జెవికి రుచింపవు. అట్టివాఁడు సన్మార్గుఁడా? నీవు విశ్వాస పాత్రుఁడ వగుసేవకునిగ నేను భావించి

నాకష్టసుఖముల వెల్లడిజేయ దలచుచుండ నీవిట్టి మాటలచే నన్ను బాధించెదవా?

సుమే—అమ్మా! నేను మిమ్ముల బాధించెదుదేమి? నేను మీమాట కెన్నఁడు నెదురాడియుండలేదు. ఆతని గుణవర్ణనజేసినంతమాత్రమున నీవు కినుకవహించుట న్యాయమే?

ఆనం—శూరాగ్రేసరా! ఏకలుషుడు నానాథుని స్వేచ్ఛాహీనునిగ నొనర్చెనో యాదురాత్ముఁడు కండకండలుగ ఖండింపబడినగాని నామనమునకు శాంతి మొదవదు. ప్రభుకార్య నిర్వాహణపరాయణా! నీవీవధనుగావించి నాచిత్తసంతాప మార్పుము.

సుమే—అమ్మా! నేజెప్పబోవు మాటలయందుఁ లోపమున్నను నన్ను మన్నింపుము. పరమపావన తేజుఁడగు నారాయణరావును జంపించినపిమ్మట నీవుపొందెడి ఫలమేమి? బాలుఁడగు నారాయణరావునం దెట్టి దోషమున్నను మాతృసమానురాల వగుని వాతని మందలించి సన్మార్గమున నడిపించవచ్చును. కాన నట్టి దుర్మార్గ ప్రాలోచనను మానుము.

ఆనం—తుచ్ఛుఁడా! నీవు ప్రభువునాజ్ఞాబద్ధుడవని దలఁచి యీకార్యంబు జేయుమని జెప్పినందులకు నీవునాకు నీతిఁ గఱపుచుంటివా? సాహసుఁడ వనితలచి నారహస్యము

నుగూడ వెల్లడిజేసుకొంటినిగదా? పౌరుషకృత్యంబులఁ జేయునెడ నాడుదాడివలె నూరకుండి యిక నీవుచేసెడిదేమి? ఛీ! పౌరుషముమాలిన బ్రదుకు కన్నను మరణమే మేలు. గొప్ప వీరుఁడవును, ధీరుఁడవును ననుకొంటినిగాని యిట్టి భీరుఁడ వనితలంపకపోతిని. ఇట్టివాఁడవు రణమున నేదియో ఘనకార్యము చేసెదనని విఱ్ఱవీగద వేల?

సుమే.—ఏమి నేను పరాక్రమహీనుండనా? సంగరంగమున నన్నెవరయిన నెదిరిపోరగలరే? ఇంటనుండు నాడుదానికి నాయుద్ధనైపుణ్యము నీ కెట్లు తెలియును. మహారాష్ట్ర వంశాంకురమును నాశనముచేయనిష్టములేక యట్లుంటిని. కాని నారాయణరావును వధించుటకు భయపడి వెనుదీయలేదు.

ఆనం.—ఛీ! ఇంకను పౌరుషవలె ప్రగల్భములు గొట్టుచుంటివా? నాకార్యసాఫల్యమునకుఁ దగినవారి నప్పుడే యేర్పాటు గావించితిని. ఇది నాయాజ్ఞ కాదు. చూడుము.

అని తనచేతనున్న జాబు నాతనికి జూపించెను. సుమేర్సింగా జాబునంతయు జదువుకొని "అమ్మా!. నేనీకార్యమును జేయజాలనని తలచుచుంటివా? సుక్షత్రియవంశసంజాతుఁడనై ఖడ్గము హస్తమునదాల్చి యెల్లపుడు రణభూమిని నోలలాడుచు

సమయము వచ్చెనేని రిపులరక్తము ద్రావి మాంసంబు భుజించి పేగులు నమలగల శక్తిసామర్థ్యంబుల గలనేనా యిట్టి స్వల్పకార్యమున కావెఱగొందుట— ఇదే నీయాజ్ఞ శిరమున దాల్చి యాతని వధించెదను—”

పదమూడవ ప్రకరణము.

“కంచయే చేనుమేసిన కలదెదిక్కు—”

1773-వ సంవత్సరము అగష్టు 30-వ తేదీని యొక యావనుఁడు పూనాకు దక్షిణపు దిక్కుననున్న పార్వతీదేవలయంబున కరగిదేవిని బ్రార్థించి శనివారపు భవనమును జేరుచుండ నాతనికిఁ గాల్బలమున విపరీత మగుకలవరము గానన య్యెను. అంతనాతఁడు హరిఫంతుఫడ్కేను బిలిచి యాతని కా వృత్తాంతముఁ దెలియపఱచి యేయల్లరియు జరుగకుండఁ జూడవలయునని యాజ్ఞయిచ్చి భోజనమున కేగి పిమ్మట మధ్యాహ్న విశ్రాంతికొఱ కంతఃపురమున శయనాగారమునకుఁ బోయెను. కాలకర్మంబున హరిఫంతుఫడ్కే బుద్ధి మందగిల్లెను. అందుచే నాతఁ డాయల్లరినిగూర్చి శ్రద్ధవహింపలేదు.

అప్పుడచ్చటికి సుమేర్సింగువచ్చి తానుచేయు ఘాతుకకృత్యమునుగూర్చి విచారింపసాగెను.

"ఔరా! నేనెట్టి దుష్కృత్యమాచరింపవలసినది. బాల్యమునుండి పెంచిన మొలకను జేతులార నేనే చంపుకొనవలసి వచ్చినదికదా? ఏదుర్మార్గులచేనైన కీడుమూడు ననిశంకించి తండ్రిచే నాకర్పింపబడినవానిని నే నెట్లు ఖండింపగలను? ఆతని నమ్మకమంతయు నాయందునిచియున్న ఆ బాలునిజంపి వేయుటకు నాఖడ్గమాతని శిరమున కే నెట్లు గుఱిజేయగలను? రాకాసుధాకరునిబోలు యాకుమార పీష్వాశిరమును ఖండించి కోమలరక్తధారల మాతృభూమిపై బ్రవహింపజేయు ఘాతకుఁడనవలసియున్నట్లున్నది."

"అయ్యో! ఇది హిందూదేశమున కరిష్టముకాదా? శివాజీ మహారాజుచే స్థాపింపబడి శుక్లపక్షచంద్రునిభాతి దినదిన ప్రవర్ధమాన యగుబాలార్కతేజు డగు నారాయణరావుచే బరిపాలింపబడుచున్న మహారాష్ట్రరాజ్య నిర్మూలమునకు నేను కారణమగు చుంటినిగదా?

"అక్కటా! ఆతని జంపుటకు నాకు చేతులెట్లాడును. మాటతలచుకొనినంతమాత్రమున శరీరము నీరగుచున్నది. ఒక ఆడుదానిచేఁ బురికొల్పబడి నే నీదారుణమును గావించి యపఖ్యాతిని భరింపగలనా?

"భరింపజాల—నిక్కముగ భరింపజాల—

"ఏమిచేయుటకును దోచకున్నదే? నే నీకార్యమును వదలుకొనెదను.

"వదలుకొని ఆనందముఖము మరలచూడగలనా? ఆమె నన్ను పరాక్రమహీనుండని దూషింపదా?"

"ఖడ్గమా! రణరంగమున వైరివీరులను జంపదగు నీ వీకోమలాంగుని జంపిన నీకేమిలాభము— సంగరంగమున పెక్కుయోధుల పీచమడంచి రుధిరంబుగ్రోలి మత్తెక్కియున్న నాశిరమును ద్రుంచి నీవు శాంతిబొందుము."

"ఏమి! అంతకంతకు నాకు బిచ్చియెత్తుచున్నది. నేను ధైర్యమవలంబింపకున్న కార్యసాఫల్యము కానేరదు. ఆమె నన్ను పరాక్రమహీనుండననియు, నారాయణరావువధకు భీతిల్లుచుంటినినియుఁ బలికిన బలుకులు నాహృదయమున శల్యములై నాటుచున్నవి. ఆతనివధించినగాని నాపౌరుష మామెకు వెల్లడికాఁజాలదు."

"నా పౌరుషము పరీక్షించుట స్త్రీయా? ఆమెమాటకై నాతని వధింతునా?"

"ఏమయిననుసరే! వాగ్దత్తముచేసి తిరిగిపోవుటనావంటి ధీరులకు ధర్మముకాదు. కాన నిప్పుడే యాతని వధించెదను, పిదప నేనిట్టి కార్యము జేసితినని లోకంబునకు వెల్లడియైనమాత్రమున నాకేమిభయము— రఘునాధరావు చేవ్రాలున్న నాజ్ఞాపత్రమున్నదికదా?"

అంత నారాయణరావు నిదురించుచున్న యంతఃపుర [illegible]వలిభాగమున బూర్వము నారాయణరావుచే బహిరంగముగ

దెబ్బల శిక్ష వేయబడినందున మత్సరపూరితుండును గానున్న ఘాతుక కృత్యమున ముఖ్యుడును నగు తుల్యాజీపవారును ఆనందచేఁ బురికొల్పబడిన మరికొందరు నచ్చటికివచ్చి సుమేర్సింగును గలసికొనిరి.

మహమ్మద్ యూసఫ్ సుమేర్సింగు నుద్దేశించి "ఓయీ నీవు ఆనందాబాయికి మాటయిచ్చి నీ వీవిధమున విచారింప జెల్లునే? ఇట్టి పిరికిపంద విట్టికార్యమున కేల యొప్పుకొంటివ"ని హేళన జేయు నాతఁడు "వీరులారా! నేను భీరువనై యుండ లేదు మీరాకకై యెదురు జూచుచుంటిని—ంచు—"

అని వారితో నారాయణరావు పరుండియున్న గదియొద్ద కేతెంచెను.

అచ్చటవారి కొక వీరాగ్రేసరుఁడు గానుపించెను. వారాతనిగాంచినంతనే పెద్దకేకలిడుచు "నీప్రాణంబులు దక్కించుకొనదలచితివేని మాతోఁ జేరుము. కాకున్న నీప్రాణంబులపై నాశ పదలుకొమ్ము." అనిరి.

అంతనా యోధుడు తన రాజభక్తిని జూపించుచు "దుర్మార్గులారా! మీ రెట్టి ఘాతుకకృత్యములొనర్చుచుండిరి. మీరు నారాయణరావు పీష్వాతిండిఁదినుచు నాతని వధింపనెంచుచున్నారా?

"ఓ సుమేర్సింగు! నీయట్టి రాజభక్తిపరాయణుండు లే

డని జనులు జెప్పుకొనుచుండిరి. ఆమాటల నసత్యముఁ జేయదలచితివా? ఇట్టిరాజద్రోహకార్య మాచరింపు మనినిన్నెవ్వరైన బ్రోత్సహించియున్నారా? ధనమునకుగాని, బ్రాపకమునకుగాని, మన ప్రభువును సకలగుణాభిరాముండును నగుకుమార పీష్వాను జంపనెంచుచున్నావా? నీకిట్టి దురాచరణంబు కర్తవ్యమే? ధనమునకాశపడిగాని, తదితరము నాశించిగాని యశస్సును బాడుచేసుకొనకుము."

వీరుఁడు జెప్పుచున్నమాటలకు సుమేర్సింగు మానసము డోలాయమానమయ్యె.

మహమ్మద్ యూసఫ్ సుమేర్సింగును విలోకించి యాతని మనమం దుద్భవించిన నూతనభావమును గ్రహించి. "ఓయీ! సుమేర్సింగు! దుర్మతి యగుయీ బుధసింగు చెప్పిన బలుకులచే నీ మనంబు కఱగి దుఃఖించుచుంటివా? నీవు ప్రగల్భములు పలుకుట కేగాని— మరియెందుకును గాదు.

సుమేర్సిం గాతని మాటలకు గుపితుండై, నేను వాగ్దానముఁ చేసి తిరిగిపోదు ననుకొంటివా? కొలదికాలములోనే నేను పలికెడి మాటలను గ్రహింపగలవ" నెను.

మహమ్మద్ యూసఫ్, దుర్మార్గా! బుద్ధసింగూ! నీవు నోరెత్తకుము. మాకు నీ వెదురాడిన నిన్నిపుడే తుదముట్టించెద

ఈఖడకసింగు మొదట మమ్ముల నీవలెనే యెదిరించి మా

ఘాతకుఁ దాళఁజాలక మాపక్షమునఁ జేరెను. కావున నాశో చించుకొమ్ము.

బుద్ధసింగు తనపట్టు వదలుటలేదని, యూసప్ గ్రహించి కాలయాపనకు వెఱచి వెంటనే యాతనిఖండించి యమపురికి బంపివేసెను. వెంటనే నారాయణరావు ప్రియభృత్యుఁడగు ఇచ్ఛారామచ్చటఁ గానుపింప నాతనిని యూసఫ్ ఖండింపనుంకింప నాతఁడు పారిపోయి తన ప్రాణమును గాపాడుకొనుట కొక గోవు వెనుకను డాగియుండెను. అంతనాకరుకు తురక దయయించుకయును లేక ఇచ్ఛారాముతో బాటు గోవునుగూడ యమపురికి బంపివేసెను.

ఇంచుకయును వెఱగొందక దేశమున కాధారమగు గోవులను జంపు మూఢులుండు కాలమెట్లుండును!

సుమేర్సింగు మహమ్మద్ యూసఫ్ గోవును జంపుట గాంచి "అక్కటా! కుమారపీష్వాను వధించుటకు విచారింపను గాని పరమపావనమగు భారతవర్షమున మిగులఁ బవిత్రముగ నెన్నబడుచున్న గోవు చంపబడినందులకు నేను కడు విచారించుచున్నాడన"ని దలపోయుచుండ మహమ్మద్ యూసఫ్ తొందర జేయ వారందరును నారాయణరావు పరుండియున్న గదిలోనికి భయంకరధ్వనులతోఁ బ్రవేశింప, నాతఁ డులికిబడి లేచి వారినందరినిగాంచి, "నా సతీమణిగాంచిన స్వప్నము నిజమాయెనే?

సుమేర్సింగు! నీవు నాపైఁ గత్తినెత్తుటకు గతమేమి? నాతండ్రి మరణసమయమున నిన్నాతఁడు పరమపావనునిగఁ దలచి నీకప్పగింప లేదా? అట్టిచో నీవునన్ను జంపనుంకించెదవా? దుర్మార్గులవ్వారైన వారి దౌర్జన్యమును జూచుచుండ నీవు వారిని మందలింపక నీవుకూడా వారితో గూడిన నాకిక దిక్కేమి? నాయందు నీకున్న వాత్సల్య మేమాయెను? అయ్యో! నాకిక దిక్కేమి? వారునాపైకి వచ్చుచున్నారు.

హా! కాంతామణీ! నేనుమృత్యుదేవతనోట బడనున్నాను. ఇట్టి సమయమున నీవు నాదండనుండు భాగ్యమును నేను నోచుకొనకపోతిని గదా?

అని విలపించుచుండెను.

దగ్గరనున్న చాపాజీ ప్రభువును ప్రాణమిత్రుఁడును నైన నారాయణరావును నాదుష్టులనుండి రక్షింపజూచుచు, "నాకంఠమున జీవమున్నంత వరకు నేను నిన్ను వదలనని శత్రువుల నెదుర్కొనెను. కొంతసేపునకు మెఱుపుతీగవలె నారాయణరావచ్చటనుండి పలాయితుఁడాయెను.

సుమేర్సింగాతని వెంటనంటి యాతని బట్టుకొనెను. అప్పుడా నారాయణరావు సింగముయొద్ద కందువవలెనుండెను. ఆతఁడు గజగజ వడకుచుండెను. నోటమాటలేదు.

"తండ్రీ! సుమేర్సింగు! నన్ను రక్షింపుము—నేను నీకేమి హాని యొనర్చితిని? "

"అయ్యో! నేనేమిచేయుదును, నాకేమిచేయుటకును తోచకున్నది. ఈ కుమారపీష్వాను నే నెట్లు చంపగలను- బాబా! నారాయణరావు నే నేమిచేయగలను? నాశరీరము నావశము లేదు. నా ప్రాణము పోవుచున్నట్లున్నది. నేనేమిచేయవలయునో నాకు తెలియదు" అని యాతని దగ్గర జేర్చుకొని ముద్దాడి "నేనిటు మోహాంబోధి నోలలాడిన నాపని చెడును. తుల్యాజీపవారు, ఆనంద మొదలగువారు నన్ను శౌర్యహీనుడని నిందింతురు. కాన నేనెట్లయిన నీతని ఖండింపవలయును. నారాయణరావు, మారుమాటాడక మరణమునకు సిద్ధమైయుండుము"

"అయ్యో! నాపాపుచేతులీనాడెట్టిదుర్మార్గ మాచరించుచున్నవి? మహారాష్ట్ర బీజమును గడతేర్చుచుంటినే- నాకు మనస్స్థిమితము లేదు. నే నేమిచేయుదును?"

అని సుమేర్సింగిట్లు విచారించుచుండ మెరపుమెరసినట్లు నారాయణరా వదృశ్యుడాయెను.

—♦ పదునాల్గవ ప్రకరణము ♦—

గణపతి మందిరమున రఘునాథరావొంటరియై యుండి పూజ గావించుకొనుచుండెను. ఆతడు మిగుల నిష్ఠాపరుడై యుంటచే పూజామంటపమునుండి యావలకు వెళ్ళలేక

అపుడొక బాలుడు తలుపులను గెంటుకొనుచు గోలుగోలున నేడ్చుచు నామందిరమునకుఁ బరువెత్తి యాపూజ గావించుచున్నవానిని కౌగలించుకొని, బాబా! సుమేర్సింగు మొదలగు వారందరు నన్నుఁ జంపుటకుఁ బ్రయత్నించుచున్నారు. నన్ను రక్షింపుము. ఇది యేదియో కుట్రగాదోచుచున్నది. నాకు రాజ్య మక్కరలేదు- నన్ను రక్షింపుమని గోలుగోలున నేడ్చుచుండెను.

సుమేర్సింగు మొదలగువారందరు కిరాతులవలె భయంకరాకారములతో ఖడ్గములఁ ద్రిప్పుచు నారాయణరావుపై కేగుచుండిరి. నారాయణరావు ప్రాణమిత్రుడైన చాఫాజీ నారాయణరావుపైఁబడి యాతనికంటె ముందు ప్రాణములఁ బాయ ప్రయత్నించుచుండెను.

రఘునాథరావు నారాయణరావు నదిమిపట్టి "బాబా భయము లేదని చెప్పుచు నారాయణరావుపై కురుకుచున్న సుమేర్సింగును గాంచి "సుమేర్సింగు! ఆగుము—ఆగుము—వాని విజంపకుము" అని కేకలు వేసెను.

అందులకు సుమేర్సింగు గినిసి "ఓరీ! నీవు చావనున్నవానికి మంచివాడవుగ గనుపించుట కట్లు బలుకుచున్నావా? కాకున్న నీపత్రము నెవరులిఖించిరి. నీబాబా? నీతాతా?" యని కేకలిడుచు రఘునాథరావు నావలకు గెంటివేసి, చాఫాజీ నారాయణలపైబడి చెఱకుగడలనట్లు చెలికివేసెను.

పాపము! చాఫాజీ తన స్నేహమును జూపుచు నారాయణరావు కంటె ముందుగఁ బ్రాణములను విడిచెను.

రఘునాథరావు సంగతి నంతయును గూర్చి నిశ్చేష్టుఁడై విచారముగ నుండెను.

కలుష మతియగు నానందకు మాత్రము మిగుల నానందముగనుండెను.

సుమేర్సింగా కుమారపీష్వా రక్తధారలఁ గాంచినంతనే యాతని మనసు చెలించెను. అట్టి బాలుని నకారణముగఁ జంపినపుడు మనము చెలించుట యందాశ్చర్య మేమున్నది? ఇపుడు పూర్వపు రోషపూరితుఁడగు సుమేర్సింగుకాఁడు. విచారమగ్నుఁడై యున్మాదమందున్న వానిని మనముగాంతుము.

ఆతఁడు భయంకరాకారముగ నుండెను. ఆతని దుస్తులు రక్తమందుఁ దడిసి యుంటచే నెఱ్ఱబారి యున్నవి. ఆతని మాటలందు సరియైన యర్థము లేదు.

ఆతఁడొకసారి యేడ్చును- నవ్వును, ఆనందాబాయిని దూషించును—రఘునాథరావును నిందించును- నారాయణరావుకై విలపించును.

నారాయణరావును జంపినప్పటినుండియు నాతనికోప మంతయు విచారముగ మారి ఆనందను దుదముట్టింపఁ బ్రయత్నించుచుండెను.

"ఓసీ! దుర్మార్గురాలా! నారాయణరావును జంపించితివా? నారాయణరావును నేను చంపితినా? అయ్యో! నేనెరుగను. నేను చంపలేదు. ఆనందచంపింది. ఆనందా! పాపము కుమారపీష్వాను యెందుకు చంపావు?

అయ్యో! ఎంతపనిచేసినాను. ఆడుదాని మాటవిని వానినిచంపినాను— అదుగో! నారాయణరావు యెదురుగుండా వస్తూన్నాడు. తండ్రినికూడ నామీదకు తీసుకొని వస్తూన్నాడు. అతనితో నేను ఏమిచెప్పను— ఏది! నారాయణరావు తలకాయ యేమైనది. మొండెంకనుబడుతూవున్నది. తలపైకెగిరిపోతూవున్నది. ఆతల నాతో యేదో మాట్లాడుతోవున్నది—వింటాను—నేనునిన్ను చంపితి ననివిచారిస్తూన్నావా? నేనేమియునెఱుగను— ఆదుర్మార్గురాలి ప్రోత్సాహమే కారణము—నాతండ్రి నీ కప్పగింపలేదా? అని అడుగుచున్నావా? అయ్యో! అప్పగించెను. అయిననేమి? నేనుదుర్మార్గుడను—ఛండాలుడను—పరమపాపిని——బాబా! నీవు విచారింపవలదు; నేను నిన్ను వెంబడించుచున్నాడను— నిన్నుజంపినేను జీవించియుండగలనా? ఆనందనుకూడా! నావెంటబెట్టుకొనివచ్చెదను."

అని వెఱ్ఱికేకలిడుచు నానంద పరుండియున్న గృహము బ్రవేశించి యామెనుజంపి యాఖడ్గముతోఁ దానుకూడ నాత్మహత్యఁ గావించుకొనెను.

ఈదుర్మార్గము జరిగిన తరువాత మహారాష్ట్రులలో రెండుపక్షములుగలిగెను. నానాఫడ్నవీ సొకపక్షమును వహించియుండెను. నారాయణరావు భార్య గంగాబా యీసమయమున గర్భవతి. నానాఫడ్నవీ సామెకుగలుగు కుమారునకు పట్టణము గట్టనెంచుచుండెను. రఘునాధరావు నారాయణరావు వధకుఁ దాను కారకుఁడు గానట్లు నటించుచున్నను రాజ్యకాంక్ష చే దాను పీష్వా పదవిని బొందుటకుఁ దగిన ప్రయత్నంబులు [illegible]వించుచుండెను.

సంపూర్ణము.

8-వ పేజీలోని 1777, 1771 గా చదువుకొనవలసినది. అచ్చుతప్పులు రెండవ ఎడిషనులో సరిజేయబడును.

1948

1948

END OF
TITLE